

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 402 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 25 ఏప్రిల్ 2025 | వెల : 4/-



## పహల్గాం దాడి ఎఫెక్ట్..
# నగరాల్లో హైఅలర్ట్

- కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికలతో అప్రమత్తమైన పోలీసు శాఖ
- హైదరాబాద్‌లో కట్టుదిట్టమైన భద్రత
- ముంబై, మహారాష్ట్ర తీర ప్రాంతంలోను భద్రత పెంపు
- పాత బస్తీతో పాటు వివిధ ప్రాంతాలపై పోలీసుల నజర్
- పర్యాటక ప్రాంతాల్లో తనిఖీలు ముమ్మరం

3

జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం సమీపంలో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో హైదరాబాద్‌తో సహా తెలంగాణ రాష్ట్రంలో హైఅలర్ట్ విధించారు. కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికల మేరకు రాష్ట్ర పోలీసు శాఖ అప్రమత్తమైంది. ఉగ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో భద్రతను కట్టుదిట్టం చేశారు.



## ఇంగ్లీష్‌లోనూ
## మోదీ హెచ్చరిక

- ప్రపంచ దేశాలకు సూటి సందేశం!
- బిహార్ గడ్డ నుంచి యావత్ ప్రపంచానికి ఒక విషయం స్పష్టం చేస్తున్నా
- ఉగ్రవాదులను, వారికి అండగా నిలిచేవారిని భూమిపై ఎక్కడున్నా సరే వెంటాడతాం
- ఉగ్రవాదంతో దేశ స్ఫూర్తిని విచ్ఛిన్నం చేయలేరు.
- సాధారణంగా హిందీలో ప్రసంగించే ప్రధాని మోదీ..
- పహల్గాం ఉగ్రదాడిని ప్రస్తావిస్తూ ఆంగ్లంలోనూ హెచ్చరించడం గమనార్హం.

## ఉగ్రదాడికి నిరసనగా సీఎం రేవంత్‌రెడ్డి
# క్యాండిల్ ర్యాలీ

- ఏఐసీసీ పిలుపు మేరకు శుక్రవారం ఈ ర్యాలీ నిర్వహించనున్నారు.
- మృతుల ఆత్మకు శాంతి కలిగిలా కొవ్వుతులతో ఈ ర్యాలీలో నివాళులర్పించనున్నారు
- నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజా నుండి ఇందిరా గాంధీ విగ్రహం వరకు ర్యాలీ ఉంటుందని సీఎంవో వర్గాలు వెల్లడి



హైదరాబాద్

జమ్మూకశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 28 మంది పర్యాటకులు అసువులు బాశారు. ఈ దాడిని ప్రపంచ వ్యాప్తంగా ఖండిస్తున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉగ్రదాడిని ఖండించారు. ఉగ్రవాదుల దాడుల్లో చనిపోయిన వారికి సంతాపం వ్యక్తం చేశారు. కశ్మీర్ పహల్గాం ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించాలనుకున్న క్యాండిల్ ర్యాలీ వాయిదా పడింది. ఏఐసీసీ పిలుపు మేరకు రేపు(శుక్రవారం) ఈ ర్యాలీ నిర్వహించనున్నారు. మృతుల ఆత్మకు శాంతి కలిగిలా కొవ్వుతులతో ఈ ర్యాలీలో నివాళులర్పించనున్నారు. నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజా నుండి ఇందిరా గాంధీ విగ్రహం - మిగతా3లో



## ఆ దిశగానే
## భారత్ సమ్మిట్

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- భారతదేశం అలీనోద్యమం తీసుకొని ప్రపంచానికి నాయకత్వం వహిస్తుందని,
- రాహుల్ గాంధీ ఆలోచన మేరకు ఈ సమ్మిట్ నిర్వహిస్తున్నాం.
- తెలంగాణ ప్రభుత్వం భవిష్యత్ కోసం ఏం చేస్తుందనేది వివరిస్తాం
- వివిధ దేశాల మధ్య యుద్ధాలు జరుగుతున్న సమయంలో శాంతిని నింపేందుకు ఈ సమ్మిట్ ఉపయోగపడుతుంది.



## ఇక భారత్
## విడిచి వెళ్లాల్సిందే

- పాక్ పౌరులకు హెచ్చరిక
- దేశంలో ఉన్న పాక్ దేశస్తులు భారత్‌ను విడిచి వెళ్లిపోవాలి
- పహల్గాం ఉగ్రదాడి వెనుక పాక్ హస్తం ఉంది
- సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దాయాది దేశంపై కఠిన చర్యలు తీసుకుంటోంది



## పాక్‌ను ఒంటిరిని చేసేలా మద్దతును
# కూడగడుతున్న భారత్

- విదేశీ దౌత్యవేత్తలతో సౌత్ బ్లాక్‌లో కీలక భేటీ..!
- దాయాది దేశాన్ని ఏకాకిని చేసేదిశగా కేంద్రం రాయబారులతో సమావేశం ఏర్పాటు
- ప్రపంచ దేశాల ముందు పాకిస్తాన్‌ను ఎండగట్టేందుకు.. ఉగ్రదాదుల దాడిని ప్రపంచదేశాలకు వివరించే ప్రయత్నం చేసింది

## ములుగులో ఆపరేషన్ కగార్

- భారీ సంఖ్యలో మావోయిస్టులు మృతి?
- మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా కేంద్ర బలగాలు కూంబింగ్
- ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారని సమాచారం.
- గత మూడు రోజులుగా కొనసాగుతున్న భారీ సెర్చ్ ఆపరేషన్



ములుగు

చత్తీస్‌గఢ్–తెలంగాణ సరిహద్దులో ములుగు కర్రెగుట్టల అడవుల్లో ఆపరేషన్ కగార్ మూడో రోజు కొనసాగుతోంది. మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా కేంద్ర బలగాలు కూంబింగ్ కొనసాగిస్తున్నాయి. ధర్మతాళ్లగూడెం వద్ద అర్ధరాత్రి నుంచి జరుగుతున్న ఎదురు కాల్పుల్లో ఇప్పటిదాకా.. ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారని సమాచారం. ఇద్దరు జవాన్లు గాయపడగా.. బీజాపూర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మరోవైపు.. గత మూడు రోజులుగా కొనసాగుతున్న భారీ సెర్చ్ ఆపరేషన్ ఆధారంగా మావోయిస్టులు భారీ సంఖ్యలో మృతి చెంది ఉండొచ్చనే అనుమానాలు కలుగుతున్నాయి. - మిగతా3లో

# పాక్‌ను ఒంటిరిని చేసేలా మద్దతును కూడగడుతున్న భారత్



పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో జర్మనీ, జపాన్, పోలాండ్, బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా, ఖతర్‌తో సహా అనేక దేశాల రాయబారులతో విదేశాంగ మంత్రిత్వ శాఖ సౌత్ బ్లాక్‌లోని కార్యాలయంలో కీలక సమావేశం నిర్వహించింది. పహల్గాం దాడి ఘటన ఆయా దేశాల రాయబారులకు విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వివరించారు. పాక్ అండతో ఉగ్రవాదులు ఘాతుకానికి పాల్పడ్డ తీరును ఆయా దేశాలకు వివరించి.. దాయాది దేశాన్ని ఏకాకిని చేసేదిశగా కేంద్రం రాయబారులతో సమావేశం ఏర్పాటు చేసింది. ప్రపంచ దేశాల ముందు పాకిస్తాన్‌ను ఎండగట్టేందుకు.. ఉగ్రదాదుల దాడిని ప్రపంచదేశాలకు వివరించే ప్రయత్నం చేసింది. చైనా, కెనడాతో సహా జీ20 దేశాలు, ఎంపిక చేసిన దేశాల రాయబారులకు పహల్గాం ఉగ్రవాద దాడి గురించి విదేశాంగ మంత్రిత్వ శాఖ వివరించింది. సమావేశం దాదాపు 30 నిమిషాల పాటు కొనసాగింది. పహల్గాంలో ఉగ్రవాదులు ఎలా మారణకాండ సృష్టించారో వివరించి.. అంతర్జాతీయంగా ఆయా దేశాల మద్దతును కూడగట్టేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఇదిలా ఉండగా.. బుధవారం అర్ధరాత్రి విదేశాంగ మంత్రిత్వ శాఖ పాకిస్తాన్ అత్యున్నత దౌత్యవేత్త సాద్ అహ్మద్‌ను సైతం పిలిపించిన విషయం తెలిసిందే. భారత ప్రభుత్వం ఆయనకు 'పర్సన నాన్ గ్రాటా' నోట్‌ను జారీ చేసింది. పర్సన నాన్ గ్రాటా అంటే ఒక దౌత్యవేత్త లేదంటే.. ఓ విదేశీ వ్యక్తికి ఒక నిర్దిష్ట దేశంలో ప్రవేశం లేదంటే.. బస నిరాకరించినట్లుగా అర్థం. భారతదేశం ఈ నోట్‌ను పాకిస్తాన్ దౌత్యవేత్తలకు అందజేసింది. వారంతా వారంలోగా భారత్‌ను విడిచి వెళ్లాల్సి ఉండనున్నది. దక్షిణ కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. బుధవారం జరిగిన సీసీఎస్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్న విషయం తెలిసిందే. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ సహా ఇతర సీనియర్ మంత్రులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉగ్రవాద దాడిని తీవ్రంగా పరిగణించింది. న్యూఢిల్లీలోని పాకిస్తాన్ హైకమిషన్‌లో నియామకమైన రక్షణ, నావికాదళం, వైమానిక దళ సలహాదారులను పర్సన నాన్ గ్రాటాగా ప్రకటించాలని సీసీఎస్ నిర్ణయించిందని విదేశాంగ కార్యదర్శి తెలిపారు. ఈ క్రమంలో ఆయా దౌత్యవేత్తలను వారం రోజుల్లోగా భారతదేశం విడిచి వెళ్లాలని ఆదేశించారు. దీనితో పాటు, ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషన్ నుంచి భారతదేశం తన సైనిక సలహాదారులను సైతం వెనక్కి పిలువనున్నది. అట్టారి చెక్ పోస్ట్‌ను తక్షణమే మూసివేయాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది. చెల్లుబాటు అయ్యే పత్రాలతో ఈ మార్గం ద్వారా ఇప్పటికే భారతదేశంలోకి ప్రవేశించిన వారు మే 1, 2025 నాటికి అదే మార్గం ద్వారా తిరిగి రావాలని సూచించింది. పాకిస్తాన్‌తో సింధు జల ఒప్పందాన్ని తక్షణమే నిలిపివేయాలని కూడా భారతదేశం నిర్ణయించింది. సార్క్ వీసా మినహాయింపు పథకం కింద పాకిస్తాన్ పౌరులు ఇకపై భారత్‌లో ప్రయాణించేందుకు అనుమతి ఇవ్వరు. వీసా స్కీమ్ కింద భారతదేశంలో ఉన్న పాకిస్తానీ పౌరులు 48 గంటల్లోపు దేశం విడిచి వెళ్లాలని ఆదేశాలు జారీ చేసింది.

# భయానక అనుభవం.. ఉగ్ర దాడి నుంచి ఆ బృందం ఎలా తప్పించుకుందంటే?



**శ్రీనగర్:** అందాల కశ్మీరంలో పర్యాటకులపై తూటాల వర్షం కురిసింది. వారిపై ఉగ్ర ముష్కరులు విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు. మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాంలోని బైసారన్ ప్రాంతంలో మంగళవారం మధ్యాహ్నం జరిగిన ఈ దారుణానికి 26 మంది పర్యాటకులు బలయ్యారు. 20 మందికి పైగా గాయపడ్డారు. మృతుల్లో ఇద్దరు విదేశీయులున్నారు. వారిలో ఒకరు నేపాలీ కాగా మరొకరిది యూఏఈ. మరో ఇద్దరు స్థానికులు కాగా మిగతావారు కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, యూపీ, బిహార్ తదితర రాష్ట్రాలకు చెందినవారు. వారిలో కేరళ రాష్ట్రానికి చెందిన ఓ బృందం ఉగ్రదాడి నుంచి తృటిలో తప్పించుకుంది. కేరళ నుంచి చిన్నారి సహా దాదాపు 23 మంది కశ్మీర్ పర్యటనకు వచ్చారు. వాళ్లంతా బైసరన్ ప్రాంతంలో ప్రకృతి అందాలను ఆస్వాదించేందుకు వెళ్లారు. అయితే, టూరిస్ట్ స్పాట్‌కు వెళ్లాలంటే గుర్రంపైన వెళ్లాల్సి ఉంటుంది. దీంతో వారు గుర్రపు స్వారీ ఖరీదు అధికంగా ఉండటంతో వేరే ప్రదేశానికి ట్యాక్సీ మాట్లాడుకుని వెళ్లిపోయారు. దీంతో ఈ దాడి నుంచి తృటిలో ప్రాణాలతో పడ్డారు. వేరే ప్రదేశానికి వెళ్తున్న టైంలో తమకు కొన్ని భారీ శబ్దాలు వినిపించాయని.. దుకాణాలు మూసివేస్తున్నారని.. ప్రజలు కూడా పారిపోతున్నారని ఆ పర్యాటకులు వివరించారు. అక్కడ ఏం జరుగుతోందో తమకు అర్థంకాలేదన్నారు. మేము అందమైన ప్రదేశానికి తీసుకెళ్లమని తమ గైడ్‌ను అడిగామని.. బతికి ఉండాలనుకుంటున్నారా..? లేదా..? అని. ట్యాక్సీ అతను సరాసరి తామున్న హోటల్ వద్దకు తీసుకెళ్లాడన్నారు. టీవీలో వార్తలు చూసిన తర్వాత అక్కడ ఉగ్రదాడి జరిందని.. గుర్రపు స్వారీకి వెళ్లి ఉంటే తమ పరిస్థితి ఎలా ఉండేదోనంటూ భయంకరమైన అనుభవాన్ని వివరించారు.

## ఇక భారత్ విడిచి వెళ్లాల్సిందే



**న్యూఢిల్లీ :** భారత్‌లోని పాక్ పౌరులకు కేంద్ర మరోసారి హెచ్చరికలు జారీ చేసింది. దేశంలో ఉన్న పాక్ దేశస్తులు భారత్‌ను విడిచి వెళ్లిపోవాలని సూచించింది. జమ్మూకశ్మీర్ పహల్గాం ఉగ్రదాడిని భారత్ తీవ్రంగా ఖండిస్తోంది. పహల్గాం ఉగ్రదాడి వెనుక పాక్ హస్తం ఉందని, సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దాయాది దేశంపై కఠిన చర్యలు తీసుకుంటోంది. ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో బుధవారం సమావేశమైన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ తీసుకున్న ఐదు సంచలన నిర్ణయాల అమలుకు భారత్ వడివడిగా అడుగువేస్తోంది. వేగంగా చర్యలు తీసుకునే దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా గురువారం పాక్ పౌరులకు జారీ చేసిన అన్నీ వీసాలను భారత్ రద్దు చేసింది. వాటిలో వైద్య వీసాలు కూడా ఉన్నాయి. పాకిస్తానీలకు వీసా సేవలను నిలిపివేసింది. కొద్ది సేపటిక్రితం విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారిక ప్రకటన విడుదల చేసింది. పాక్ పౌరులకు చెల్లుబాటయ్యే అన్నీ వీసాలను ఏప్రిల్ 27 రద్దు చేస్తున్నట్లు తెలిపింది. ఆ దేశ పౌరులకు జారీ చేసిన అన్నీ వైద్య వీసాలు ఏప్రిల్ 29 మంగళవారం వరకు మాత్రమే చెల్లుబాటు అవుతాయని పేర్కొంది. సవరించిన సమయపాలన ఆధారంగా ప్రస్తుతం భారతదేశంలో ఉన్న అన్ని పాకిస్తానీలు వారి వీసాల గడువు ముగిసేలోపు వెళ్లిపోవాలని పేర్కొంది.

# పాకిస్తాన్ వెన్నులో వణుకు!

## భారత్ సర్జికల్ స్ట్రయిక్స్ చేస్తుందేమోనని మిస్సైల్స్ టెస్ట్‌కు ఆదేశాలు..!



పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్‌పై భారత్ కఠిన చర్యలకు ఉప్రకమించింది. అయితే, దాడి ఘటన తర్వాత భారత్ ఎలాంటి చర్యలు తీసుకుబోతోందని పాకిస్తాన్ భయాందోళనకు గురవుతున్నది. ఈ క్రమంలో ఈ నెల 24-25 తేదీల్లో జరిగిన ఎకనామిక్ జోన్‌లో కరాచీ తీరంలో ఉపరితలం నుంచి ఉపరితలం వరకు లక్ష్యాలను ఛేదించే క్షిపణులను పరీక్షించేందుకు పాకిస్తాన్ నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే, పరిణామాలన్నింటిని భారతీయ ఏజెన్సీలు నిశితంగా పరిశీలిస్తున్నాయి. గతంలో ఉగ్రవాదులు దాడులకు ఆత్మాహుతికి పాల్పడడంతో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు వీరమరణం పొందిన విషయం తెలిసిందే. ఆ ఘటన తర్వాత పాకిస్తాన్‌పై భారత్ సైర్జికల్ స్ట్రయిక్స్ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే మళ్లీ భారత ఎలాంటి దాడులు చేస్తుందోనని పాకిస్తాన్ ఆందోళనకు గురవుతున్నారు. పహల్గాం దాడి తర్వాత పాకిస్తాన్‌పై భారత్ కఠిన చర్యలకు ఉపక్రమించింది. సింధు జలాల ఒప్పందం రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఆ దేశంపై ఆందోళన మరింత పెరిగింది. భారత్ దాడి చేస్తుందని పాకిస్తాన్ భావిస్తున్నది. ఇందులో భాగంగానే మిస్సైల్స్‌ని పరీక్షిస్తుంది. పాకిస్తాన్ వైమానిక దళం, నావికదళానికి నోటీసులు జారీ చేసింది. ఏదైనా దాడి జరిగితే ప్రతిస్పందించాలని సైన్యాన్ని అప్రమత్తం చేసింది. పాకిస్తాన్ నేవీ విన్యాసాలు మొదలుపెట్టిందని భారత్‌లో రక్షణ, భద్రతా సంస్థల వర్గాలు తెలిపాయి. భారత కదలికలను పాక్ పరిశీలిస్తూ వస్తున్నది. పహల్గాం దాడి ఘటనకు పాల్పడిన వారితో పాటు వారి స్పాన్సర్లను జవాబుదారీగా చేస్తామని భారత్ స్పష్టం చేసింది. పాకిస్తాన్‌లో జరుగుతున్న కార్యకలాపాలను భారత ఏజెన్సీలు నిశితంగా గమనిస్తున్నాయి. పాకిస్తాన్ సైన్యం సన్నాహాలను పర్యవేక్షిస్తున్నారు. పహల్గాం దాడి తర్వాత భారతదేశంలో జరిగిన భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశంలో ప్రధాన నిర్ణయాలు తీసుకున్నారు. పహల్గాం దాడితో పాకిస్తాన్ సంబంధాలపై చర్చించారు. పాకిస్తాన్ సరిహద్దు ఉగ్రవాదానికి మద్దతును ఉపసంహరించుకునే వరకు.. 1960 నాటి సింధు జల ఒప్పందాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్లు కేంద్రం చర్యలు తీసుకున్నది. అయితే, భారత ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం తక్షణం ప్రభావం చూపకపోయినా.. దీర్ఘకాలికంగా ఇబ్బందులుపడే అవకాశాలున్నాయి. అలాగే, అట్టారిలోని ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ కూడా తక్షణమే మూసివేశారు. ఎస్ఏఏఆర్సీ వీసా మినహాయింపు పథకం కింద పాకిస్తాన్ జాతీయులను భారత్‌లో పర్యటించేందుకు అనుమతించరు. గతంలో పాక్ జాతీయులకు జారీ చేసిన వీసాలు రద్దయ్యాయి. వీసాలు రద్దయిన నేపథ్యంలో భారత్‌ను విడిచి వెళ్లేందుకు 48 గంటల సమయం ఉంటుంది.


## ఇంగ్లీష్‌లోనూ మోదీ హెచ్చరిక



**ఇంటర్నెట్ డెస్క్:** ప్రధాని నరేంద్ర మోదీ సాధారణంగా హిందీలో ప్రసంగిస్తుంటారు. అంతర్జాతీయ వేదికలపైనా ఇదే భాషలో భారత వైఖరిని స్పష్టం చేస్తుంటారు. కానీ, నేడు బిహార్‌లో నిర్వహించిన ఓ సభలో మాత్రం అరుదైన రీతిలో ఒక్కసారిగా తన ప్రసంగాన్ని హిందీ నుంచి ఆంగ్లంలోకి మార్చారు. పహల్గాం ఉగ్రదాడిని ప్రస్తావిస్తూ.. ఇంగ్లీష్‌లోనూ హెచ్చరించడం గమనార్హం. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తన బలమైన సందేశాన్ని ప్రపంచ దేశాలకు సూటిగా చేరవేసేందుకు ఆంగ్లంలో ప్రసంగించినట్లు తెలుస్తోంది. 'ఇండియా విల్ ఐడెంటిఫై, ట్రాక్ అండ్ పనిష్ ఎవ్రీ టెర్రరిస్ట్ అండ్ దేర్ బ్యాకర్స్' (ప్రతి ఒక్క ఉగ్రవాదిని, వారికి మద్దతుగా నిలిచేవారిని భారత్ గుర్తించి, వెంటాడి, శిక్షిస్తుంది) అంటూ ప్రధాని మోదీ ఆంగ్లంలో స్పష్టం చేశారు. "ఈ రోజు బిహార్ గడ్డ నుంచి యావత్ ప్రపంచానికి ఒక విషయం స్పష్టం చేస్తున్నా. ఉగ్రవాదులను, వారికి అండగా నిలిచేవారిని భూమిపై ఎక్కడున్నా సరే వెంటాడతాం. ఉగ్రవాదంతో దేశ స్ఫూర్తిని విచ్ఛిన్నం చేయలేరు. ఉగ్రవాదాన్ని శిక్షించకుండా వదిలిపెట్టబోం. బాధితులకు న్యాయం చేకూరేలా అన్ని విధాలా ప్రయత్నిస్తాం. ఈ విషయమై దేశం మొత్తం దృఢ సంకల్పంతో ఉంది" అంటూ ప్రధాని మోదీ ఇంగ్లీష్‌లో పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి వేళ భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని మోదీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు చెప్పారు. "మానవత్వాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ మాకు అండగా నిలిచారు. వారందరికీ ధన్యవాదాలు" అని పేర్కొన్నారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ఉగ్రవాదులు నరమేధానికి పాల్పడ్డారు. సైనిక దుస్తుల్లో వచ్చి.. పర్యాటకులను చుట్టుముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు.

## నేనేమీ మాట్లాడలేను.. ఒంటరిగా వదిలేయండి

### హైదరాబాద్ ఐబీ ఆఫీసర్ తండ్రి కన్నీటి వేదన



జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదులు సృష్టించిన మారణకాండకు అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. అనంతనాగ్ జిల్లా పెహల్గాం పట్టణ సమీపంలో మంగళవారం మధ్యాహ్నం పర్యాటకులే లక్ష్యంగా చేసిన దాడిలో 26 మంది పర్యాటకులు అసువులు బాసారు. పెహల్గాంలోని బైసరాన్‌కు విహార యాత్రలోభాగంగా , ప్రకృతి అందాలను వీక్షిస్తున్న తరుణంలో ఉగ్రమూకలు వారిపై దాడికి తెగబడ్డారు. దాంతో ఆ ఆనంద క్షణాలు కాస్తా విషాదంగా మారిపోయాయి. ఉగ్రదాడిలో చనిపోయిన వారిలో జార?ండ్ రాష్ట్రానికి చెందిన రిటైర్డ్ హెడ్ మాస్టర్ కుమారుడు ఉన్నారు. ఐబీ(ఇంటెలిజెన్సీ బ్యూరో) ఆఫీసర్ గా హైదరాబాద్ లో విధులు నిర్వర్తిస్తున్న మనీష్ రంజాన్.. ఉగ్రమూకల దాడిలో ప్రాణాలు విడిచాడు. రంజాన్ మృతదేహం బుధవారం స్వస్థలానికి చేరుకున్న తరుణంలో ఆయన తండ్రి మంగ్లేస్ మిశ్రా కన్నీటి పర్యంతమయ్యారు. కుమారుడి మృతదేహాన్ని చూస్తూ కృంగిపోయారు. ఈ క్రమంలోనే జాతీయ మీడియా ఆయన్ని పలకరించగా తాను మాట్లాడలేని పరిస్థితిలో ఉన్నానని, ఒంటరిగా ఉన్నానంటూ కన్నీళ్లు పెట్టుకున్నారు. 'నన్ను ఒంటరిగా వదిలేయండి. నేనే మాట్లాడలేను. కశ్మీర్ కు నవ్వుతూ వెళ్లాడు నా కుమారుడు రంజన్. ప్రతీరోజూ మాకు కాల్ చేసి మా ఆరోగ్యం గురించి అడిగేవాడు.. జాగ్రత్తలు చెప్పేవాడు. తాను అసువులు బాసిన చివరి రోజు కూడా మాకు కాల్ చేశాడు. అంతకుముందే మా కాల్ చేసి మాట్లాడిన నా కుమారుడు ఇలా వస్తాడని అనుకోలేదు' అంటూ కన్నీటి వేదనతో చెప్పారు.

## ఆయుధాలతో శ్రీనగర్‌లోకి విదేశీయులు.. ఆధారాలు ఉన్నాయన్న పాకిస్థాన్




**న్యూఢిల్లీ:** పెహల్గామ్ దాడి నేపథ్యంలో భారత్ తీసుకున్న కఠిన నిర్ణయాలను వ్యతిరేకిస్తూ పాకిస్థాన్ ప్రతీకార చర్యలకు దిగింది. ఉగ్రదాడిలో పాకిస్థాన్ హస్తం ఉన్నట్లు భారత్ పేర్కొన్న విషయం తెలిసిందే. దీనిపై పాకిస్థాన్ సర్కారు స్పందించింది. పెహల్గామ్ దాడిలో తమ ప్రమేయం ఉన్నట్లు ఆధారాలు చూపాలని పాకిస్థాన్ కోరింది. ప్రపంచ దేశాలకు ఆ ఆధారాలను వెల్లడించాలని పాకిస్థాన్ డిప్యూటీ ప్రధాని, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ తెలిపారు. ఇవాళ ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్, ఇతరులతో కలిసి మాట్లాడారు. శ్రీనగర్‌లోకి కొందరు విదేశీయులు ఆయుధాలతో ప్రవేశించారని, దానికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని డిప్యూటీ ప్రధాని దార్ తెలిపారు. భారత ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు ఆ వ్యక్తులను శ్రీనగర్‌లో దాచినట్లు పాక్ డిప్యూటీ పీఎం ఆరోపించారు. భారతీయ నిఘా సంస్థలు విదేశీయులకు సపోర్టు ఇస్తున్నాయని, ఆ విదేశీయులు భారత్‌కు ఐఈడీలు సరఫరా చేస్తున్నట్లు విదేశాంగ శాఖ మంత్రి పేర్కొన్నారు. ఒకవేళ భారత్ తమపై ఎలాంటి చర్యలకు దిగినా, దాన్ని ఎదుర్కొనేందుకు పాక్ సైనిక దళాలు సిద్ధంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. పెహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు మృతిచెందారు.

సూర్య


# ములుగులో ఆపరేషన్ కగార్

-మొదటిపేజీ తరువాయి

గాలింపు చర్యల్లో డీఆర్‌జీ బస్తర్ ఫైటర్ కోబ్రా, సీఆర్పీఎఫ్, ఎస్టీఎఫ్ సైనికులు, మూడు రాష్ట్రాల పోలీసులు పాల్గొంటున్నారు. ఐదు వేల మంది మాత్రమే కర్రెలగుట్టను రౌండప్ చేశారని పోలీస్ అధికారులు చెబుతున్నారు. కానీ, పలు ఆంగ్ల మీడియా ఛానెల్స్ మాత్రం ఆ సంఖ్య పదివేల దాకా ఉండొచ్చని చెబుతోంది. సుమారు 2,500 మంది మావోయిస్టులు దాగి ఉన్న సమాచారంతో.. వేలమంది పోలీస్, కేంద్ర భద్రతా బలగాల సిబ్బంది కర్రెగుట్టలను చుట్టుముట్టినట్లు తెలుస్తోంది. గత మూడు రోజులుగా మూడు హెలికాప్టర్లు, పదుల సంఖ్యలో డ్రోన్‌ల ద్వారా ములుగు అటవీ ప్రాంతంలో కూంబింగ్ కొనసాగుతోంది.



### మాకేం సంబంధం లేదు

కర్రెగుట్టలో జరుగుతున్న సెర్చ్ ఆపరేషన్.. కూంబింగ్‌కు తమకు సంబంధం లేదని తెలంగాణ పోలీసులు ప్రకటించారు. ఈ వ్యవహారాన్ని పూర్తిగా ఛత్తీస్‌గఢ్– కేంద్ర బలగాలు చూసుకుంటున్నాయని, తమకు ఎలాంటి సమాచారం కూడా లేదని ఐజీ చంద్ర శేఖర్ రెడ్డి ప్రకటించారు. కూబింగ్‌లో పాల్గొంటున్న కేంద్ర భద్రత బలగాలకు మంచినీరు, ఆహారం, తుపాకులు, మందు గుండు సామాగ్రిని పోలీసులు చేరవేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుండడంతో.. కర్రెగుట్టల అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్ జరగవచ్చని నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి.మరోవైపు.. ఛత్తీస్‌గడ్ వైపు నుంచి ఊసూర్ బ్లాక్‌లోని కర్రెగుట్టల సమీపంలో మంగళవారం కాల్పులు జరిగినట్లు తెలుస్తోంది. కానీ, కాల్పులను పోలీసులు ధృవీకరించలేదు. కేవలం సెర్చింగ్ ఆపరేషన్ మాత్రమే చేస్తున్నామని చెబుతున్నారు. కర్రెగుట్ట అటు ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లా ఊసూర్ బ్లాక్ పరిధిలో.. ఇటు ములుగు వాజేడు మండలం పరిధిలో విస్తరించి ఉన్నాయి. ఇటీవల మావోయిస్టుల నుండి కర్రెగుట్టల్లో బాంబులు అమర్చామని.. గుట్టల్లోకి ఎవరు రావొద్దంటూ లేఖ విడుదల చేశారు. ఈ లేఖపై ములుగు ఎస్పీ శబరీష్ స్పందించారు. అడవి ఉత్పత్తులపై ఆధారపడి ఆదివాసులు బతుకుతున్నారని, బాంబుల పేరుతో వారిని బెదిరించడం సమంజసం కాదన్నారు. చట్టవిరుద్ధ పనులు చేస్తున్న మావోయిస్టులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. మరోవైపు.. మావోయిస్టుల లేఖతో అప్రమత్తమైన కేంద్ర బలగాలు కర్రెగుట్టల్లో కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. మరీ ముఖ్యంగా.. మావోయిస్టు మోస్ట్ వాంటెడ్ మడవి హిడ్మా, హిడ్మా దళం కర్రెగుట్టల్లో సంచరిస్తున్నట్లుగా కేంద్ర సాయుధ బలగాలకు ఉప్పందించనట్లుగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ముమ్మరంగా సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు.

### కూంబింగ్ సరికాదు

ఇదిలా ఉంటే.. కేంద్రం, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఝూర?ండ్ ప్రభుత్వాలు వెంటనే కాల్పుల విరమణను పాటించి, మావోయిస్టులతో శాంతి చర్చలకు సానుకూల వాతావరణాన్ని కల్పించాలని పీస్ డైలాగ్ కమిటీ(పీడీసీ) చైర్మన్ జస్టిస్ బి.చంద్రకుమార్ విజ్ఞప్తి చేశారు. మరోవైపు.. కర్రెగుట్టలకు సంబంధించి పౌరహక్కుల సంఘం నేత ప్రొఫెసర్ హరగోపాల్ వెంటనే కాల్పులు ఆపాలని డిమాండ్ చేశారు. ఓ వైపు శాంతి చర్చల ప్రతిపాదన తెస్తూనే ఇటువంటి హత్యకాండకు ప్రభుత్వాలు తెగబడటం దుర్మార్గమన్నారు. ఈ ముసుగులో సాధారణ ప్రజానీకం మరణించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారాయన. ప్రభుత్వం నుంచి ముందుగా శాంతి చర్చల అడుగులు పడాలని, ఆ ప్రతిపాదన మావోయిస్టుల నుంచి కూడా వచ్చిందని గుర్తు చేశారు. శాంతి చర్చలకు అడుగులు పడుతున్నాయని భావిస్తున్న తరుణంలో భద్రతా బలగాలను ఉసిగొల్పి మావోయిస్టులను పూర్తిస్థాయిలో అంతమొందించాలని చూడటంతో ఒక దుర్మార్గమైన చర్య అంటూ హరగోపాల్ వ్యాఖ్యానించారు.

# ఉగ్రదాడికి నిరసనగా సీఎం రేవంత్‌రెడ్డి క్యాండిల్ ర్యాలీ

-మొదటిపేజీ తరువాయి

వరకు ర్యాలీ ఉంటుందని సీఎంవో వర్గాలు వెల్లడించాయి. ఈ ర్యాలీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క?, పలువురు మంత్రులతో పాటు కాంగ్రెస్ నేతలు భారీ సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉంది. బాధితులకు అండగా ఉంటామని చెప్పారు. ఉగ్రదాడికి నిరసనగా సాయంత్రం సీఎం రేవంత్‌రెడ్డి క్యాండిల్ ర్యాలీ చేపట్టనున్నారు. ఉగ్రదాడులు, ప్రస్తుతం అక్కడి పర్యాటకుల పరిస్థితి, పరిణామాలపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్‌లతో చర్చించారు. సాయంత్రం నిర్వహించ తలపెట్టిన కొవ్వొత్తుల ర్యాలీ అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షిస్తున్నారు. హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో గల పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరా గాంధీ విగ్రహం వరకు ర్యాలీ తీయనున్నారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొననున్నారు. ఏఐసీసీ కార్యాలయంలో అమరులకు కాంగ్రెస్ నేతల నివాళి కాగా.. ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో ఇవాళ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం ప్రారంభమైంది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన సీడబ్ల్యూసీ సమావేశం జరుగుతుంది. పహల్‌గామ్ ఉగ్రవాదుల దాడి నేపథ్యంలో ప్రత్యేక సమావేశాన్ని కాంగ్రెస్ ఏర్పాటు చేసింది. పహల్‌గామ్ ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన మృతులకు ఈ సమావేశంలో కాంగ్రెస్ నేతలు నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేష్, సల్మాన్ కుర్షిద్, అంబికా సోనీ, ఇతర సీడబ్ల్యూసీ సభ్యులు పాల్గొన్నారు.

# బాహుబలి సభకు భారీ ఏర్పాట్లు



**వరంగల్ :** 25 ఏళ్ల వైభవాన్ని చాటిచెప్పేలా అట్టహాసంగా ఏర్పాట్లు చేస్తోంది గులాబీ పార్టీ. బాహుబలి వేదిక.. ఉద్యమ ప్రస్థానాన్ని గుర్తు చేసేలా ప్రదర్శనలు.. ఇలా చెప్పుకుంటే పోతే ఎన్ని విశిష్టతలు ఉండబోతున్నాయని భారతీయ రాష్ట్ర సమితి పార్టీ సంకేతాలు ఇస్తోంది. పోరాటాల పురిటిగడ్డ వరంగల్ వేదికగా కనీవినీ ఎరుగని రీతిలో జనసమీకరణ చేసి తమ సత్తా చాటుతామంటోంది కారు పార్టీ. ఇంతకీ ఏర్పాట్లు ఎంతవరకు వచ్చాయి.వరంగల్‌ను సెంటిమెంట్‌గా భావిస్తున్న గులాబీ పార్టీ.. మూడు జిల్లాల సరిహద్దు అయిన ఎల్కతుర్తి దగ్గర రజతోత్సవ మహాసభ నిర్వహించేందుకు పార్టీ ప్లాన్ చేసింది. ఏప్రిల్ 27వ తేదీన జరగబోయే ఈ మహాసభకు ఉమ్మడి వరంగల్, కరీంనగర్, మెదక్ జిల్లాల సరిహద్దు ప్రాంతం వేదికైంది. తమ సత్తా ఏంటో ఈ సభ ద్వారా చాటుతామంటోంది కారు పార్టీ కేడర్. సభకు సుమారు పది లక్షల మంది కార్యకర్తలు వస్తారని పార్టీ అంచనా వేస్తోంది. రాష్ట్ర నలుమూలల నుంచి తరలివచ్చే జనాలకు ఏ మాత్రం ఇబ్బందులు తలెత్తకుండా పక్కా ప్లాన్ ప్రకారం ఏర్పాట్లు జరుగుతున్నాయి. సమయం దగ్గర పడుతుండటంతో పనులు వేగవంతంగా సాగుతున్నాయి. మొత్తం 1213 ఎకరాల్లో బహిరంగ సభకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అందులో 159 ఎకరాల్లో సభా ప్రాంగణం. 5 ఎకరాల విస్తీర్ణంలో సభా వేదిక ఉంటుంది. ఐదు వందల మంది కూర్చునేలా బాహుబలి వేదిక నిర్మాణమవుతోంది. సభకు వెనుకాలే 4 ఎకరాలు వీఐపీ పార్కింగ్‌కు కేటాయించారు. ఇక 150 ఎకరాల్లో పబ్లిక్, ఎఎఖ, ప్రెస్ సహా ఉద్యమకారులకు ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేస్తున్నారు. మిగిలిన స్థలాన్ని భోజన వసతి, పార్కింగ్ కోసం కేటాయించారు. ఎటువైపు నుంచి వచ్చే వాహనాలు అటువైపే పార్క్ చేసేలా.. ఐదు ప్రాంతాల్లో పార్కింగ్‌కు ఏర్పాటు చేస్తున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో పది లక్షల మజ్జిగ ప్యాకెట్లు, 10 లక్షల వాటర్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచనున్నారు.రాజకీయ పార్టీలు పెట్టే బహిరంగ సభలకు కొంత డబ్బులు ఖర్చు అవ్వడం కామన్ విషయమే. ఇక ఎన్నికల సమయంలో పెట్టే భారీ బహిరంగ సభలకు అయితే కోట్లల్లో ఖర్చు అవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో భారీ బహిరంగ సభలకు కేరాఫ్ అడ్రస్ కచ్చితంగా భారత రాష్ట్ర సమితినే. ఉద్యమ కాలం నుంచి అధికారంలో ఉన్న ఇప్పుడు ప్రతిపక్షంలో కూర్చున్న బహిరంగ సభలు నిర్వహించడంలో ఆ పార్టీ ప్రత్యేకత వేరు. మిగతా రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలోనే బహిరంగ సభలో నిర్వహిస్తే బీఆర్ఎస్ మాత్రం కనీసం ఏడాదికి ఒకటి రెండు బహిరంగ సభలో నిర్వహిస్తూ వస్తుంది. అధికారంలో ఉండగా కొంగర కలాన్‌లో ఐదు లక్షల మందితో పెద్ద ఎత్తున సభ నిర్వహించి సక్సెస్ చేసింది. అధికారంలో ఉండగానే రైతు మహాసభ నిర్వహించింది. ఇక వరంగల్లో ఉద్యమ కాలంలో పోరుగర్జన, సింహ గర్జన లాంటి సభలను లక్షలాది మందితో సక్సెస్ చేసుకుంది. కానీ ఇప్పుడు అంతకు మించి అంటూ మరోసారి గులాబీ సత్తా చాటేందుకు ముందుకు వస్తుంది బీఆర్ఎస్.తనకు అచ్చి వచ్చిన వరంగల్‌లోనే మరో అతి భారీ బహిరంగ సభకు తెరలేపింది. ఏప్రిల్ 27వ తేదీన పార్టీ 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ సందర్భంగా ఈ బాహుబలి బహిరంగ సభ జరగనుంది. ఇందుకోసం 10 లక్షల మందిని సమీకరించాలని టార్గెట్‌గా పెట్టుకుంది గులాబీ పార్టీ. అయితే జన సమీకరణం పక్కన పెడితే ఖర్చు కూడా బాహుబలి స్థాయిలోనే కనిపిస్తుంది. ఇప్పటికే అధికారికంగా ప్రతి నియోజకవర్గానికి 25 లక్షల రూపాయలు పార్టీ తరపున చెక్కులు విడుదల చేశారు. ఈ అమౌంట్ దాదాపుగా రూ. 30 కోట్లు. దీంతోపాటు 1200 ఎకరాలను రైతుల దగ్గర లీజుకు తీసుకుంది పార్టీ. ఈ 1200 ఎకరాల్లో చదును చేయడం, బారికేడ్లు వేయడం, రోడ్లు వేయడం, స్టేజ్, గెస్ట్ ల కోసం ప్రత్యేక ఏర్పాట్లు ఇలా కేవలం సభాస్థల వద్ద మరొక 20 నుంచి 25 కోట్ల రూపాయలు ఖర్చే అవకాశం కనిపిస్తుంది.వీటితోపాటు రాష్ట్రవ్యాప్తంగా 500 మంది ఆర్టిస్టులతో వాల్ రైటింగ్ నిర్వహిస్తుంది పార్టీ. ఏప్రిల్ 20వ తేదీన మొదలుపెట్టి వారం రోజులపాటు అంటే బహిరంగ సభ జరిగే 27 వరకు రాష్ట్రవ్యాప్తంగా గులాబీ జెండాలు ఫ్లెక్సీలు, హోర్డింగులు పెట్టించనుంది. వీటితోపాటు పేపర్లు టీవీల్లో అడ్వర్టైజ్మెంట్ లు కూడా.. వీటి కోసం మరొక 20 ? 25 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు సమాచారం. ఇక జన సమీకరణ కోసం ఇప్పటికే ఆర్టీసీకి రూ. 9 కోట్లు చెల్లించింది భారత రాష్ట్ర సమితి. వీటితోపాటు ప్రైవేటు వాహనాలు. మధ్యలో వారికి భోజనాలు, సభా స్థలం వద్ద పది లక్షల మజ్జిగ ప్యాకెట్లు, 10 లక్షల వాటర్ ప్యాకెట్లు, కూలర్లు ఇలా వీటన్నింటికీ మరో పాతి కోట్లు ఖర్చు చేయనున్నారు. ఇలా గులాబీ బాహుబలి బహిరంగ సభ కోసం దాదాపు రూ. 100 కోట్ల దాకా ఖర్చు పెట్టనుంది పార్టీ. ఈ లెక్కన తెలుగు రాష్ట్రాల్లో జన సమీకరణ పరంగా చూసిన, ఖర్చుపరంగా చూసిన ఇదే భారీ బహిరంగ సభ.ఈ బహుబలి సభకు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన బీఆర్ఎస్ నేతలంతా ఏర్పాట్లలో బిజీ బిజీగా ఉన్నారు. సభా ఏర్పాట్ల దగ్గర నుంచి జనసమీకరణ వరకు అనేక కమిటీలు ఏర్పాటు చేసుకుని సమన్వయంతో పనిచేస్తున్నారు. ప్రతి నియోజకవర్గంలోనూ నేతలు సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నారు.

## తెలంగాణలో మరింత పెరగనున్న ఎండల తీవ్రత



**హైదరాబాద్:** తెలంగాణలో రానున్న రెండు రోజుల్లో ఎండల తీవ్రత మరింత అధికంగా ఉండే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2–3 డిగ్రీలు ఎక్కువగా ఉండే వీలుందని వెల్లడించింది. ఇవాళ, రేపు ఉత్తర తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా వడగాల్పులు వీచే అవకాశముందని పేర్కొంది. చాలా జిల్లాల్లో రాత్రిపూట వేడి వాతావరణం మరింత ఎక్కువగా ఉండనుందని తెలిపింది. ఉత్తర, దక్షిణ ఉపరితల ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం తెలిపింది. శుక్ర, శనివారాల్లో కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే వీలుందని పేర్కొంది. గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశముందని వెల్లడించింది.

## ఆ దిశగానే భారత్ సమ్మిట్



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించబోయే భారత్ సమ్మిట్ లో వంద దేశాలకు సంబంధించిన 450 ప్రతినిధులు పాల్గొంటున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క్ స్పష్టం చేశారు. భారతదేశం అలీనోద్యమం తీసుకొని ప్రపంచానికి నాయకత్వం వహిస్తుందని, ఆ దిశగానే సమ్మిట్ నిర్వహిస్తున్నామన్నారు భట్టి విక్రమార్క. గురువారం హెచ్ఐసీసీ నుంచి మాట్లాడిన భట్టి విక్రమార్క.. ' రాహుల్ గాంధీ ఆలోచన మేరకు ఈ సమ్మిట్ నిర్వహిస్తున్నాం. ఉదయం గం. 7.30ని.ల నుంచి గం.10.30 ని.ల వరకూ ఎన్ఆర్జీసీ పథకం ఫీల్డ్ విజిటింగ్ చేస్తాం. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమం వివరిస్తాం. 2:45 నుంచి 4 గంటల వరకు తెలంగాణ ప్రభుత్వం భవిష్యత్ కోసం ఏం చేస్తుందనేది వివరిస్తాం. వివిధ దేశాల మధ్య యుద్ధాలు జరుగుతున్న సమయంలో శాంతిని నింపేందుకు ఈ సమ్మిట్ ఉపయోగపడుతుంది. శనివారం సాయంత్రం ఇందిర మహిళ శక్తి బజార్ శిల్పకళ వేదిక సందర్శిస్తాం. పెహల్గామ్ ఉగ్రదాడి దురదృష్టకర సంఘటన. ఈ ప్రాంతాన్ని రేపు రాహుల్ గాంధీ సందర్శిస్తారు. అనంతరం భారత్ సమ్మిట్ కి రాహుల్ గాంధీ హాజరు అవుతారు. అహింస, సత్యాగ్రహ పద్ధతి ప్రపంచం పాటించాలని కోరుకుంటున్నాం. భారత్ సమ్మిట్ ద్వారా వివిధ దేశాల ప్రతినిధులు తెలంగాణకి వస్తారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న వనరుల వివరిస్తాం. న్యాయం అన్ని వర్గాలకు దక్కాలనేది కాంగ్రెస్ మూల సిద్ధాంతాలు. మా ప్రభుత్వం ద్వారా ప్రపంచానికి ఈ మూల సిద్ధాంతం తెలియజేస్తాం. ప్రగతిశీల భావజాలం ఉన్న, న్యాయ సిద్ధాంతం ఉన్న పార్టీలను ఈ సమ్మిట్ కి ఆహ్వానిస్తాం' అని భట్టి పేర్కొన్నారు. భారత్ ఫౌండేషన్ సహకారంలో ఈ నెల 25, 26వ తేదీల్లో హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్(హెచ్ఐసీసీ)లో భారత్ సమ్మిట్ 2025 నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది.

## అఖిలపక్ష భేటీకి అన్ని పార్టీలను ఆహ్వానించాలి: అసదుద్దీన్ ఒవైసీ



**హైదరాబాద్:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి జరిగిన నేపథ్యంలో అఖిలపక్ష భేటీ నిర్వహించాలని కేంద్రం నిర్ణయించిన నేపథ్యంలో ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. ఈ భేటీపై బుధవారం రాత్రి కేంద్ర మంత్రి కిరణ్ రిజిజుతో మాట్లాడానని, ఐదు నుంచి 10 ఎంపీలున్న పార్టీలతో భేటీ యోచన ఉన్నట్లు చెప్పారని అన్నారు. “ తక్కువ ఎంపీలున్న పార్టీలను ఎందుకు ఆహ్వానించరని అడిగా. అందర్నీ పిలిస్తే భేటీకి ఎక్కువ సమయం పడుతుందని చెప్పారు. ఇది కేవలం భాజపా లేదా ఇతర పార్టీల అంతర్గత భేటీ కాదు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అఖిలపక్ష భేటీ అనే గట్టి సందేశం ఇవ్వాలి. అఖిలపక్షాల సూచనలకు ప్రధాని మరో గంట సమయం కేటాయించలేరా? మీ సొంత పార్టీకి పూర్తి మెజార్టీ లేదు. ఇది కేవలం రాజకీయ అంశం కాదు.. జాతీయ సమస్య. నిజమైన అఖిలపక్ష భేటీ నిర్వహించాలని మోదీని కోరుతున్నా. పార్లమెంట్‌లో ఎంపీలున్న అన్ని పార్టీలను భేటీకి ఆహ్వానించాలి” అని అసదుద్దీన్ ఒవైసీ డిమాండ్ చేశారు.

## పహల్గాం దాడి ఎఫెక్ట్.. నగరాల్లో హైఅలర్ట్



జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం సమీపంలో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో హైదరాబాద్‌తో సహా తెలంగాణ రాష్ట్రంలో హైఅలర్ట్ విధించారు. కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికల మేరకు రాష్ట్ర పోలీసు శాఖ అప్రమత్తమైంది. ఉగ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో భద్రతను కట్టుదిట్టం చేశారు.
నగరంలోని గతంలో టెర్రరిస్టుల దాడులకు గురైన ప్రాంతాలు సహా పలు ప్రాంతాల్లో భద్రతా సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. మరో వైపు, తిరుమలలో కూడా భద్రతను కట్టుదిట్టం చేశారు అధికారులు. పహల్గాంలో ఉగ్ర దాడి జరిగిన నేపథ్యంలో టీటీడీ.. తిరుమలలో సెక్యూరిటీని కట్టుదిట్టం చేసింది. తిరుమలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో తిరుమలలో సెక్యూరిటీని పెంచారు. తిరుమల ఘాట్ రోడ్డులోని లింక్ రోడ్డు సమీపంలో వాహనాలను టీటీడీ విజిలెన్స్ అధికారులు తనిఖీ చేస్తున్నారు. ఈ క్రమంలో అనుమానం వచ్చిన వాహనాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. తిరుమలలో అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.

### మహారాష్ట్రలోనూ...

మహారాష్ట్ర రాజధాని ముంబై నగరంతో పాటు దాని తీర ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లు పటిష్టం చేసినట్లు ఓ పోలీసు అధికారి తెలిపారు. ఈ దాడి అనంతరం మహారాష్ట్ర హోంశాఖ అప్రమత్తమైంది. సముద్ర మార్గంలో నిఘాను మరింత కట్టుదిట్టం చేయాలని ముంబై పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా ముంబై తీర ప్రాంతంలో భద్రతను పెంచారు.

# సంపాదకీయం

## పొత్తుతో చిత్తయ్యేదెవరు?

గత లోక్‌సభ ఎన్నికలకు ముందు విడిపోయిన ఎఐఎడిఎంకె, బిజెపి పొత్తు ఒకటిన్నర సంవత్సరాల తర్వాత, 2026 ప్రారంభంలో జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు ముందు తిరిగి ఏర్పర్చుకొనేందుకు రెండు పార్టీలు ముందడుగు వేస్తున్నాయి. 2021లో అధికారాన్ని కోల్పోయినప్పటి నుండి తన ప్రాబల్యాన్ని కోల్పోతూ వస్తున్న ఎఐఎడిఎంకె డిఎంకె నేతృత్వంలోని కూటమిని అధికారం నుండి తొలగించే ప్రయత్నాలలో బిజెపితో చేతులు కలిపేందుకు సిద్ధమవుతున్నది. మరోవంక, దక్షిణాదిన వ్యాప్తి చెందేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఫలించక పోవడంతో తమిళనాడులో బలం పెంచుకునేందుకు బిజెపి సైతం ఆత్రుతతో వ్యవహరిస్తున్నది.అయితే ఆ రెండు పార్టీలు తప్పనిసరి పరిస్థితులలో చేతులు కలుపుతున్నా ఆచరణలో పరస్పరం అవిశ్వాసంతో వ్యవహరిస్తున్నాయి. ఆయా పార్టీలలో సైతం పొత్తుకు సానుకూలమైన సంకేతాలు కనిపించడం లేదు.ముఖ్యమంత్రి, డిఎంకె అధ్యక్షుడు ఎంకె స్టాలిన్ నియోజకవర్గాల పునర్విభజన, త్రిభాషా విధానం వంటి అంశాలను దూకుడుగా లేవనెత్తడంతో పాటు బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంతో సంఘర్షణకు దిగడం ద్వారా 'తమిళ్ ప్రైడ్' ఆయుధంగా ప్రజల సానుభూతి పొందే ప్రయత్నం చేస్తున్నారు. ఓ విధంగా రాష్ట్రరాజకీయాలపై ఆధిపత్యంతో వ్యవహరిస్తున్న డిఎంకెను ఎదుర్కొనేందుకు అవసరమైన సైద్ధాంతిక, రాజకీయ పటుత్వం ఎఐఎడిఎంకె-బిజెపి కూటమిలో కనిపించడం లేదు. బిజెపితో తిరిగి పొత్తు పెట్టుకోవడంపై ఎఐఎడిఎంకెలో అసంతృప్తి గుసగుసలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. చివరకు ఈ పొత్తులో కీలకంగా కనిపించిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా సైతం ఒత్తిడులు ఎదుర్కొంటున్నట్లు కనిపిస్తున్నది. ఆయన మద్దతుతోనే బిజెపి మాజీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై ఏకపక్షంగా వ్యవహరిస్తూ, అన్నాడిఎంకెను మాత్రమే కాకుండా పార్టీలో కీలక నేతలను సైతం దూరం చేసుకున్నారని తెలుస్తోంది. పొత్తు ప్రకటన కోసం చెన్నైకి రావడానికి రెండు రోజుల ముందు కొంతమంది బిజెపి కార్యకర్తలు ఢిల్లీ వెళ్లి ఆయనను కలిసి అన్నామలైను అధ్యక్ష పదవి నుండి తొలగించాలని కోరితే ఆయన తీవ్రమైన ఆగ్రవేశాలు వ్యక్తం చేశారు.నాయకత్వం విషయం తమకు వదిలివేసి బూత్ స్థాయిలో పార్టీ పని చూసుకోండి అంటూ మందలించి పంపించారు. నాయకులపై ఫిర్యాదు చేయడానికి ఢిల్లీకి రావద్దని హెచ్చరించారు. అయితే, ఎఐఎడిఎంకెతో పొత్తు కోసం ఏప్రిల్ 10న అమిత్ షా చెన్నైకి వచ్చినప్పుడు, దాని నాయకుడు ఇ కె పళనిస్వామి విమానాశ్రయంలో తనకు స్వాగతం చెప్పేందుకు రాకపోవడంతో ఖంగుతిన్నారు. ఆ రోజు సాయంత్రం అనుకున్న ఎన్‌డిఎ మీడియా సమావేశం బిజెపి సమావేశంగా మారింది. దానితో వెంటనే ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతకర్త గురుమూర్తి వద్దకు వెళ్లి సమాలోచనలు జరిపారు. ఆ వెంటనే అన్నామలై సైతం వెళ్లి ఆయనను కలిశారు. అన్నాడిఎంకె- బిజెపి పొత్తులో మొదటి నుండి గురుమూర్తి కీలక భూమిక నిర్వహిస్తున్నారు. ఆ తర్వాతనే రాష్ట్ర అధ్యక్షుడిని మార్చడం, మరుసటి రోజు మాజీ అన్నాడిఎంకె నేత నైనార్ నాగేంద్రన్‌ను రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రకటించిన తర్వాతనే పొత్తు ఖరారు చేస్తూ అమిత్ షా ఏర్పాటు చేసిన మీడియా సమావేశానికి పళనిస్వామి రావడం జరిగింది. అయితే ఆ తర్వాత తమ పొత్తు సీట్ల సర్దుబాటు వరకే అని, ఎన్నికల అనంతరం తాము ఏర్పాటు చేయబోయే మంత్రివర్గంలో బిజెపి ఉండబోదని పళనిస్వామి ప్రకటించడం గమనార్హం. అన్నాడిఎంకెతో పొత్తు ప్రకటించిన తర్వాత ఇటీవలి సంవత్సరాలలో బిజెపి వైపు ఉన్న మాజీ ఎఐఎడిఎంకె నాయకులు, మాజీ సిఎం ఓ పన్నీర్ సెల్వం, తన సొంత పార్టీ ఎఎంఎంకెకు నాయకత్వం వహిస్తున్న టిటివి దినకరన్ వంటి వారు ఈ కూటమికి దూరంగానే కనిపిస్తున్నారు. బిజెపి- ఎఐఎడిఎంకె కూటమి అటువంటి పార్టీలను ఎన్‌డిఎ కూటమిలో ఎలా తీసుకురాగలదో చూడాలి. చెన్నైలో తమ కూటమిని ప్రకటిస్తూ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా బిజెపి ఎఐఎడిఎంకె అంతర్గత విషయాలలో జోక్యం చేసుకోదు లేదా తొలగించిన నాయకులను తిరిగి చేర్చుకోవాలని వారిని అడగదు. ఎటువంటి జోక్యం ఉండదు అని స్పష్టమైన హామీ ఇవ్వాల్సి రావడం గమనార్హం. 2016 ఎన్నికలలో స్వతంత్రంగా పోటీ చేసిన బిజెపి ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. దాని 188 మంది అభ్యర్థులలో ఎనిమిది మంది తప్ప మిగిలిన వారందరూ డిపాజిట్లు కోల్పోయారు. 2.8% వద్ద, బిజెపి ఓట్ల వాటా 2011 ఎన్నికలలో పొందిన 2.2% నుండి స్వల్పంగా మాత్రమే పెరిగింది. అంతకు ముందు లోక్ సభ ఎన్నికలకు మాత్రమే పరిమితమైన ఎఐఎడిఎంకె-బిజెపి పొత్తు మొదటిసారిగా 2021లో అసెంబ్లీ ఎన్నికలకు విస్తరించింది. దానితో మొదటిసారిగా బిజెపి నాలుగు సీట్లు గెల్చుకోగలిగింది. ఆ పార్టీ రాష్ట్రంలో అసెంబ్లీ సీట్లను గెలుచుకోవడం ఇది మూడోసారి మాత్రమే. ఎఐఎడిఎంకె సీట్ల సంఖ్య 66కు పడిపోయింది. చాలా సీట్లలో పోటీ చేసిన ఎఐఎడిఎంకె తన ఓట్ల వాటాను 33.3%కి తగ్గించుకుంది. అయితే, కేవలం 20 సీట్లలో పోటీ చేసినప్పటికీ బిజెపి ఓట్ల వాటా స్వల్పంగా 2.6%కి పడిపోయింది. సెప్టెంబర్ 2023 లో, ఎఐఎడిఎంకె నాయకత్వంపై అన్నామలై చేసిన వ్యాఖ్యలు రెండు పార్టీల మధ్య సంబంధాలను తెంచుకొనే వరకు వెళ్లడంతో 2024 లోక్‌సభ ఎన్నికల్లో స్వతంత్రంగా పోటీ చేశాయి. డిఎంకె నేతృత్వంలోని ఇండియా బ్లాక్ రాష్ట్రంలోని 39 లోక్‌సభ స్థానాలను గెలుచుకోవడం ద్వారా తన ఆధిపత్యాన్ని కొనసాగించడంతో వారిద్దరూ ప్రభావం చూపలేకపోయారు. 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాలను అసెంబ్లీ స్థాయిలో పరిశీలిస్తే, ఒక్క సీటు కూడా గెలవలేకపోయినప్పటికీ, బిజెపి 59 సెగ్మెంట్లలో రెండవ స్థానంలో, 64 సెగ్మెంట్లలో మూడవ స్థానంలో నిలిచింది. వీటిలో, బిజెపి 56 అసెంబ్లీ సెగ్మెంట్లలో 20 శాతం కంటే ఎక్కువ ఓట్లను, 20 సెగ్మెంట్లలో 30 శాతం కంటే ఎక్కువ ఓట్లను సాధించింది. ఆ బలంతోనే వచ్చే ఎన్నికలలో తన ఉనికిని మరింతగా పెంచుకునేందుకు బిజెపి ఉత్సాహ పడుతున్నది. తమిళ పార్టీలు తమ సైద్ధాంతిక పటుత్వం కోల్పోయాయని, దానితో ఇప్పుడు జాతీయ రాజకీయ పార్టీలకు తమిళనాడులో అనువైన వాతావరణం ఏర్పడుతున్నదని తుగ్లక్ సంపాదకుడు ఎస్ గురుమూర్తి భావిస్తున్నారు. అందుకనే అన్నాడిఎంకె- బిజెపి కూటమిని తమిళ ప్రజలు ఆదరిస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే, జయలలిత మరణం తర్వాత అన్నాడిఎంకె శ్రేణులు అందరినీ ఉమ్మడిగా తీసుకెళ్లగల నాయకత్వం ఆ పార్టీలో కనిపించడం లేదు. మరోవంక బిజెపిని 'తమిళ్ వ్యతిరేక' పార్టీగా ప్రజలు చుస్తున్నారని, అందుకనే ఆ పార్టీతో పొత్తు పెట్టుకొని దెబ్బ తిన్నామని గతంలో ఆ పార్టీ నాయకులు బహిరంగంగా వ్యాఖ్యానించారు. ప్రస్తుతం తమిళనాడు గవర్నర్ ఆర్ ఎన్ రవి వ్యవహారం సైతం బిజెపిని 'తమిళ వ్యతిరేక' పార్టీగా చూపే ప్రయత్నాలకు ఊతం కలిగిస్తున్నట్లు ఆ పార్టీ నాయకులే ఆందోళన చెందుతున్నారు. అసెంబ్లీ రెండు సార్లు ఆమోదించిన బిల్లులను ఆమోదించకుండా పక్కన పడవేయడం ద్వారా సుప్రీం కోర్టు ద్వారా చివాట్లు తిన్న తర్వాత కూడా ఆయన వైఖరిలో మార్పు కనిపించడం లేదు. ఆ బిల్లుల్లో ఒక బిల్లు విశ్వవిద్యాలయాల వ్యవహారాలలో గవర్నర్ పాత్ర నామమాత్రమే అని స్పష్టం చేస్తుంది. ఏప్రిల్ 16న అన్ని విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లు, రిజిస్ట్రార్‌లతో ముఖ్యమంత్రి స్టాలిన్ సమావేశం నిర్వహించారు. అయితే విశ్వవిద్యాలయాలపై ముఖ్యమంత్రి కన్నా తానే అధికుడని సంకేతం ఇచ్చేందుకు ఏప్రిల్ 25 నుండి మూడు రోజుల పాటు ఊటీలో అన్ని విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్ల సమావేశం ఏర్పాటుచేసి, దానికి స్వయంగా ఉపరాష్ట్రపతి జగదేవ్ ధంకర్‌ను ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం లేకుండా ఈ విధంగా సమావేశం ఏర్పాటు చేయడం సుప్రీంకోర్టు తీర్పు ధిక్కారమే అంటూ కేవలం డిఎంకె కూటమిలోని పక్షాలే కాకుండా అన్నాడిఎంకె,- బిజెపి కూటమిలోని పక్షాలు సైతం ఆగ్రవేశాలు వ్యక్తం చేస్తున్నాయి. చివరకు బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ ప్రముఖులు సైతం గవర్నర్ చర్యను సమర్థించలేకపోతున్నారు. గవర్నర్ చర్యలు రాజకీయంగా డిఎంకె కూటమికి బలం చేకూరుస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందుకనే తక్షణమే గవర్నర్‌ను మార్చాలని చూస్తున్నట్లు తెలుస్తున్నది. మరోవంక, అన్నామలైని కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకురావడం ద్వారా తమిళ రాజకీయాల్లో కీలక వ్యక్తిగా కొనసాగించాలంటూ అమిత్ షా చేస్తున్న ప్రయత్నాలు సైతం ఈ కూటమి సయోధ్యకు ప్రశ్నార్థకం చేస్తున్నాయి. పరస్పర వైరుధ్యాల మధ్య ఈ కూటమి వచ్చే ఏడాది ఎటువంటి ఫలితాలు సాధించగలదో చూడాల్సి ఉంది.

# దేశవిదేశాల్లో రాణించిన టంగుటూరి

భానుమతి వలెనే టంగుటూరి సూర్యకుమారి కూడా బహుముఖ ప్రజ్ఞావంతురాలు. ఆమె నాట్యకారిణి, నటి, గాయని మాత్రమే కాదు మంచి వక్తగా కూడా గుర్తింపు తెచ్చుకుంది, తెలుగు పాటని, తెలుగు భాషని, భారతీయ నృత్యాలను స్వదేశంలోనే కాకుండా విదేశాల్లోనూ ప్రాచుర్యం పొందడానికి ఆవిడ చేసిన కృషి అపూర్వం. అనన్య సామాన్యం. ప్రాచ్య, పాశ్చాత్య నృత్య, సంగీతాలకు మధ్య సుహృద్భావ సేతువుగా అంతర్జాతీయ కీర్తినందిన మధురగాయని ఆమె. టంగుటూరి సూర్యకుమారి (నవంబర్ 13, 1925 – ఏప్రిల్ 25, 2005) అలనాటి తెలుగు సినిమా నటి, ప్రసిద్ధ గాయకురాలు. ఆమె నవంబర్13,1925లో రాజమండ్రిలో జన్మించారు. ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు తమ్ముడు టంగుటూరి శ్రీరాములు కూతురు. మూడో ఏటనుంచే పాటలుపాడేది. 1937లో మద్రాసు చేరుకుని, పన్నెండు, పదమూడేళ్ళ ప్రాయంలోనే సినీరంగ ప్రవేశము చేసి, 'రైతుబిడ్డ' సినిమాలో నటించింది. 1952లో ఆమె తొలి మద్రాసు అందాల సుందరి (మిస్ మద్రాసు)గా ఎంపికైంది. సూర్యకుమారి రూపం, కంఠస్వరం రెండూ బాగా ఉండడంచేత, అప్పటికే పెదనాన్న ప్రకాశం సభల్లో ప్రార్థన గీతాలు పాడుతూండడం చేత సినిమావారి పిలుపు వచ్చింది. సాంప్రదాయ నియమ, నిష్టలుగల కుటుంబం కావడం చేత కొంత వ్యతిరేకత ఎదురయ్యింది. సూర్యకుమారి కంఠం, రంగూ, రూపం ఆకర్షణీయంగా ఉన్నా, మామూలు అమ్మాయిల కంటే కొంచెం పొడవుగా ఉండటం చేత, సినిమా రంగంలో సమస్య ఎదురైంది. ఆనాటి సగటు హీరోలు ఆమె కంటే పొట్టిగా ఉండటం కారణం. అదీ కాక ఆమె బ్రాహ్మణ, పేరుపొందిన రాజకీయ కుటుంబం నుంచి రావటమే కాదు, ప్రేమ సన్నివేశాలలో హీరోయిన్ మీద హీరో చెయ్యి వెయ్యడం, ఇత్యాదివి ఒప్పుకొనేవారు కాదు. గొప్ప చాతుర్యం ఉండి కూడా ఆమె సినిమాల్లో సుస్థిరత పొందలేక పోయింది. అయినా సూర్యకుమారి సినిమాల్లోకి వచ్చి తెలుగు, తమిళ, కన్నడ, హిందీ నాలుగు భాషల్లోనూ మొత్తం ఇరవై ఆరు సినిమాల్లో నటించింది. విప్రనారాయణ' ఆమె తొలిచిత్రం. అదృష్టం, జయప్రద దేవత, చంద్రహాసన, దీనబంధు. భక్తపోతన, భాగ్యలక్ష్మి, కృష్ణప్రేమ, గీతాంజలి, అదృష్టదీపుడు, మరదలి పెళ్లి, భక్త రామదాసు తదితర తెలుగు చిత్రాల్లో ఉడన్', 'ఖటోలా' తదితర హిందీ చిత్రాల్లో, 'కటకం', 'నేంసారనౌక మొదలైన తమిళ చిత్రాల్లో నటించింది. అలాగే కన్నడ చిత్రం భారతి'లో, ఆంగ్ల చిత్రం 'బాంటే వయిటి లోనూ నటించింది. సూర్యకుమారి, లండన్లో నాట్య ప్రదర్శనలు నిర్వహిస్తూ, కాళికాదేవిగా నాటకాల్లో నటించేది. లలిత గీతాలు యాభై, దేశభక్తిగీతాలు యాభై మొత్తం నూరు గ్రామఫోను రికార్డులు ఇచ్చింది. అలాగే ఒక యాభై దాకా తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల సినిమాల్లో తన గొంతుతో పాడిన పాటల రికార్డులు ఉన్నాయి. నటన కంటే



సూర్యకుమారి పాడిన దేశభక్తి గీతాలు, లలితగీతాలు, అష్టపదులు వంటివాటికి ఎక్కువ ప్రజాదరణ లభించడంచేత ఆమె పాట కచ్చేరీలు తరుచూ చేస్తూండేది. ఆంధ్రలోని చాలా ఊళ్ళలో లలిత సంగీత కచ్చేరీలు చేసింది. పేరు ప్రతిష్టలు, ప్రజాదరణ ఆమెకు తృప్తినివ్వలేదు. ఏదో ప్రత్యేక కృషి చెయ్యాలన్న తపన, మూడు నాలుగేళ్ళపాటు కరతాళ ధ్వనులకు, ప్రశంసలకు దూరంగా ఉండి, చదువుమీద దృష్టి కేంద్రీకరించి, ప్రైవేటుగా కేంబ్రిడ్జి సీనియర్ పరీక్ష వ్రాసి, ప్రథమశ్రేణిలో పాసైంది. పలు భాషా చిత్రాలలో నటించిన సూర్యకుమారి మంచి గాయకురాలు కూడా. స్వాతంత్ర్యోద్యమ సమయములో మా తెలుగు తల్లికి మల్లెపూదండ, దేశమును ప్రేమించుమన్నా మొదలైన అనేక దేశభక్తి గీతాలు పాడింది. ప్రకాశం పంతులు ఆమె కళాభిరుచిని బాగా ప్రోత్సహించి, శాస్త్రీయ సంగీతం నేర్పించాడు. ఆయన ఏ సభకు వెళ్ళినా ఆమెను తీసుకెళ్ళి జాతీయ గీతాలు పాడించేవాడు. 1953 అక్టోబరు 1న ఆంధ్ర రాష్టావతరణ సభలో నెహ్రూ, రాజాజీ, ప్రకాశం ప్రభృతుల సమక్షంలో , వందే మాతరం, మా తెలుగు తల్లికి మల్లె పూదండ పాటలు ఆలపించి అందర్నీ సంభ్రమాశ్చర్యాలలో ముంచెత్తింది. వీటితో పాటు 'స్వప్నజగతిలో ఛాయావీణ' మొదలైన లలిత గీతాలు, అడవి బాపిరాజు 'ప్రభువుగారికీ దణ్ణం పెట్టూ', 'రావోయి చిన్నవాడా' మొదలైన జానపద గీతాలు కూడా పాడుతుండేది. హెచ్.ఎం.వి. తదితర గ్రామఫోన్ కంపెనీలు ఈమె పాటలను రికార్డు చేశాయి. ఆమె పాడిన పాటలు గ్రాంఫోన్ రికార్డులుగా వెలువడి విరివిగా అమ్ముడు పోయేవి. ప్రత్యేకంగా రాయించుకున్న పాటలు ఆమెతో పాడించి మరీ గ్రామఫోన్ రికార్డులుగా తీసుకురావడానికి అప్పటి గ్రాంఫోన్ కంపెనీ హెచ్.ఎం.వి. విశేష ఆసక్తి ప్రదర్శించేది, అలా ఆమె పాడిన పాటల్లో జాతీయ గీతాలు, భావగీతాలు, అష్టపదులు ఇలా చాలా రకాలు ఉన్నాయి. శంకరంబాడి సుందరాచారి రచించిన 'మా తెలుగుతల్లికి మల్లె పూదండ..' పాటని ఆమె పెదతండ్రి టంగుటూరి ప్రకాశం పంతులుతో వివిధ రాజకీయ సభల్లో పాడి ప్రాచుర్యం తెచ్చింది. ఆ సభల్లో వక్తగానూ ఆమెకు పేరుండేది. వెండి కంచాలలో వేడి బువ్వుందోయ్, పసిడి కంచాలలో పాల బువ్వుందోయ్, తిందాము రావోయ్ జాబిలి, ఆడుకుందాము రావోయ్ జాబిలీ' అంటూ నటిస్తూ పాడిన 'దేవత' చిత్రంలోని పాట, నారదుడుగా 'శ్రీకృష్ణ ప్రేమ'లో నటిస్తూ 'రేపే వస్తాడంట గోపాలుడు మాపే వస్తాడంట గోపాలుడు...' ఇలా చాలా పాటలు ప్రజాదరణ పొందాయి. 1958లో భారత చలనచిత్ర పరిశ్రమ ప్రతినిధుల బృందంలో ఒక ప్రతినిధిగా అమెరికాను సందర్శించి, తన ఉపన్యాసాలతో ఆకట్టుకుంది. అలా వారితో ఏర్పడిన సంబంధాలు 1959లో కొలంబియా యూనివర్సిటీ ట్యూటర్ గా వెళ్లి, పాశ్చాత్య సంగీతం, పాశ్చాత్య నృత్యాల్లో శిక్షణ పొంది వచ్చింది. సూర్యకుమారి ఆ రోజుల్లోనే హాలీవుడ్ కి వెళ్లి ప్రముఖ దర్శకుడు ఆల్ ఫ్రెడ్ హిచ్ కాక్ వద్ద పని చేసింది. ఇంగ్లండ్లో సిరపడి ప్రముఖ పెయింటర్ హెరాల్డ్ ఎల్విన్ ను వివాహం చేసుకుని ఇండియా పెర్ఫార్మింగ్ ఆర్ట్స్' అనే సంగీత నాట్య పాఠశాలను నిర్వహించింది. ఇందులో భారతీయ పాశ్చాత్య కళలను, కళాకారుల ప్రదర్శనలు ఏర్పాటు చేయడం, పరస్పర సదవగాహన పెంపొందించం ముఖ్య ఆశయం. 1968లో ఆమె కృషిని బ్రిటిషు రాణి గుర్తించింది. 1969లో గాంధీజీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా మహాత్మా గాంధీకి నివాళులర్పిస్తూ సెయింట్ పాల్ కెథెడ్రల్ లో గానం చేసిన ప్రథమ భారతీయ వనిత ఆమె. నార్వే, స్వీడన్, హాలెండ్, స్పెయిన్, కెనడా, అమెరికా మొదలైన పలు దేశాలలో భారతీయ సంగీత శిక్షణాలయాలు నెలకొల్పి, వందలాది కళాకారులను తయారు చేసింది. అమెరికాలో బ్రాడ్వే థియేటరులో విశ్వకవి రవీంద్రుని 'కింగ్ ఆఫ్ ది డార్క్ ఛాంబర్' నాటకంలో రాణి పాత్ర ధరించి, బ్రాడ్వే అవార్డు పొందిన మొదటి భారతీయ నటి. ఆ నాటకాన్ని న్యూయార్కులో ఎనిమిది నెలలపాటు ప్రదర్శించి, అటు తరువాత ఆఫ్రికాలో నాలుగు నెలలు పర్యటించింది. రవీంద్రనాథ్ ఠాగూర్ రాసి 'ది కింగ్ ఆఫ్ ది డార్క్ ఛాంబర్' నాటకంలో నటించింది. ఆ నాటకానికి దేశ విదేశాలలో విశేష ఆదరణ లభించడమే కాకుండా విదేశీయుల అభిమానాన్ని కూడా చూర గొ నే అవకాశం కలిగింది. కొలంబియా యూనివర్సిటీలో, లండను యూనివర్సిటీ విద్యాసంస్థలలో, బ్లాక్ థియేటరులోను భారతీయ నృత్యకళ సంగీతంపై వర్క్ షాపులు నిర్వహించింది. 1975లో హైదరాబాదులో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభ ఆమె సేవలను గుర్తించి సత్కరించింది. 1979లో రాజ్యలక్ష్మి అవార్డుతో ఆమెను గౌరవించింది. ఆమె ఏప్రిల్ 25, 2005 న లండనులో మరణించింది.

# రేడియో ఆవిష్కర్త మార్కోనీ

గుగ్లి ఎల్మో జియోవన్ని మారియా మార్కోనీ (1874 ఏప్రిల్ 25 – 1937 జూలై 20) ఇటాలియన్ ఆవిష్కర్త, ఎలక్ట్రికల్ ఇంజనీర్. అతను సుదూర ప్రాంతాలకు రేడియో ప్రసారాలు పంపుటకు, రేడియో టెలిగ్రాఫ్ వ్యవస్థను అభివృద్ధి చేయుటలో పితామహుడుగా గుర్తింపు పొందాడు. అతను రేడియో యొక్క ఆవిష్కర్త. 1909 లో కార్ల్ ఫెర్డినాండ్ బ్రాన్ తో కలసి వైర్?లెస్ టెలిగ్రాఫీ అనే అంశంపై భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి తీసుకున్నాడు. 1897 లో బ్రిటన్ లో వైర్?లెస్ టెలిగ్రాఫ్, సిగ్నల్ కంపెనీకి వ్యవస్థాపకునిగా ఉన్నాడు. అతను ఇతర భౌతిక శాస్త్రవేత్తల ప్రయోగాలను ఆధారంగా చేసుకొని రేడియో అనే కొత్త ఆవిష్కరణ చేసి వ్యాపార రంగంలో ఘనమైన విజయాన్ని సాధించాడు. రేడియో అనేది విద్య స్థాయి, సామాజిక, ఆర్థిక స్థితి, లింగం వయస్సుతో సంబంధం లేకుండా ప్రపంచ వ్యాప్తంగా చాలా మందికి చేరే మాస్ మీడియా. కాంతి వేగ పౌనఃపున్యాలతో విద్యుత్ అయస్కాంత తరంగాలను మాడ్యులేషన్ చేయటం ద్వారా తీగల ఆధారము లేకుండా గాలిలో శబ్ద సంకేతాలను ప్రసారం చేయు ప్రక్రియను దూర శ్రవణ ప్రక్రియ అంటారు. ఇలాంటి ప్రసారాలను వినటానికి ఉపయోగించే సాధనాన్ని రేడియో అంటారు. సమాచారాల చేర వేత కోసం గతంలో చాలామంది చేసిన ప్రయోగాలన్నీ మార్కోనీ పరిశోధనలకు దోహద పడ్డాయి. మార్కోని 1874 ఏప్రిల్ 25 లో ఇటలీ దేశంలోని బొలొగ్నాలో అన్నీ జేమ్?సన్, గుసెప్ మార్కోనీ దంపతులకు జన్మించాడు. విద్యార్థి దశలో మార్కోనీ పరిశోధనల పట్ల మక్కువ చూపించేవాడు. తన తల్లిదండ్రులచే నియమించబడిన ప్రైవేట్ ఉపాధ్యాయుల నుండి ఇంట్లో రసాయనశాస్త్రం, గణితం, భౌతిక శాస్త్రాలను నేర్చుకున్నాడు.లివోర్నోలోని ఉన్నత పాఠశాల భౌతిక ఉపాధ్యాయుడు ప్రొఫెసర్ విన్సెంజో రోసా 17 ఏళ్ల మార్కోనీకి భౌతిక దృగ్విషయాల ప్రాథమిక విషయాలను, అలాగే విద్యుత్తుపై కొత్త సిద్ధాంతాలను నేర్పించాడు.18 యేళ్ళ వయస్సులో అతను తిగిరి బోలోగ్నాకు తిరిగి వచ్చాడు. 1890 ల ప్రారంభంలో, అతను "వైర్‌లెస్ టెలిగ్రాఫీ" అనే ఆలోచనపై పనిచేయడం ప్రారంభించాడు, అంటే ఎలక్ట్రిక్ టెలిగ్రాఫ్ ఉపయోగించిన వైర్లను కనెక్ట్ చేయకుండా టెలిగ్రాఫ్ సందేశాలను ప్రసారం చేయడం. బోలోనా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ రీగ్ అధ్వర్యంలో ఇరవయ్యేళ్ళ యువకుడు మార్కోనీ కొన్ని నెలల పాటు కృషి చేశాడు. తల్లిదండ్రులతో బాటు నివసిస్తున్న తన ఇంటి పై అంతస్తు లోనే అతని ప్రయోగశాల ఉండేది. 1888 లో, విద్యుదయస్కాంత వికిరణాన్ని ఉత్పత్తి చేయగలవచ్చునని, గుర్తించగలమని నిరూపించాడు. ఒకరోజు అర్ధరాత్రి సమయంలో తల్లిని నిద్రలేపి ఓ తమాషా చూపిస్తానని పైకి తీసుకెళ్ళాడు. ఒకచోట మోర్స్ కీ 12 అడుగుల దూరంలో ఎలక్ట్రిక్ బెల్ ని అమర్చాడు. కీని నొక్కినప్పుడల్లా గంట



మోగడం ప్రారంభించింది. మధ్యలో తీగలు లేకపోయినా గంట మోగటం ఆశ్చర్య పరిచింది. వైర్ లెస్ విధానం ద్వారా తొలి సంకేతాన్ని ప్రసారం చేసిన ఈ ప్రయోగం గొప్ప చారిత్రాత్మక సంఘటన అని చాలాకాలం తరువాత మార్కోనీ తల్లి గ్రహించ గలిగింది. మార్కొనీ క్రమంగా సంకేతాలు వెళ్ళగలిగే దూరాన్ని పెంచుతూ పోయాడు. ఓ చిన్న గుట్ట ఆవలిపైపు దాకా సంకేతాలు వెళ్ళగలిగాయి. సంకేతం ఆవలి వైపున చేరగానే దాన్ని గుర్తించానని తెలియ జేయడానికి గాను ఆయన తమ్ముడు గుట్టపై నిలబడి నాట్యం చేసేవాడు. క్రమంగా సంకేతాలను ఎక్కువ దూరం ప్రసరించేలా చేయడంలో మార్కోనీ కృతకృత్యు డయ్యాడు. 1898 వేసవిలో సముద్ర మధ్యంలో జరిగిన పడవ పందేల గురించి ఎప్పటికప్పుడు వార్తలు పంపడానికి డబ్లిన్ వార్తా పత్రిక మార్కోనీని నియమించింది. ఆయన సముద్ర తీరంలో గ్రాహకాన్ని అమర్చి, వైర్ లెస్ ప్రసారిణిని ఓ పడవలో ఉంచుకొని బయలు దేరాడు. వార్తలను వైర్ లెస్ ద్వారా సముద్ర తీరానికి పంపితే, అక్కడి నుంచి వార్తా పత్రిక కార్యాలయానికి టెలిఫోన్ ద్వారా చేర వేశారు. వైర్ లెస్ ద్వారా పంపబడిన మొట్టమొదటి పత్రికా వార్త ఇదే. వేల్స్ రాకుమారుడు ఒకసారి విహార నౌకలో వెడుతూ వైట్ దీవుల కావల జబ్బు పడ్డాడు. కుమారుని ఆరోగ్య పరిస్థితిని ఎప్పటి కప్పుడు తెలుసు కోవాలని విక్టోరియా రాణి సంకల్పించింది. వెంటనే మార్కోనీని అభ్యర్థించగా అతడు వైర్ లెస్ పరికరాలను నెలకొల్పి, 16 రోజుల పాటు నిర్విరామంగా వార్తలను చేరవేసే ఏర్పాటు చేశాడు. మొత్తం 150 టెలిగ్రాంలు అటూ, యిటూ ప్రసారం చేయబడ్డాయి. 1909 లో రెండు పడవలు సముద్ర మధ్యంలో ఢీ కొన్నాయి. వైర్ లెస్ ద్వారా తీరానికి సమాచారం వెంటనే అందించక పోయి ఉంటే 1700 మంది ప్రయాణీకులు మునిగిపోయే వారు. 1912 ఏప్రిల్ లో టైటానిక్ అనే ఓడ సముద్ర మధ్యంలో ఓ మంచు కొండను ఢీకొంది. ఓడ మునిగి పోతుండగా అక్కడి ఆపరేటర్ వైర్ లెస్ ద్వారా %ూూ% సంకేతాలను అనేక సార్లు పంపించాడు. ఫలితంగా 700 మందిని రక్షించటానికి వీలైంది.1907 లో బ్రిటిష్ నావికాదళానికి చెందిన ఓడలు ప్రపంచ పర్యటన చేస్తున్న సందర్భంగా జాతీయ గీతం వాద్యాలాపనను ఒక ఓడ నుండి మరో ఓడకి ప్రసారం చేసుకో గలిగారు. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో సముద్ర తీరం నుంచి 30 మైళ్ల దూరంలో ఉండే యుద్ధనౌకకు వైర్ లెస్ ద్వారా మార్కోనీ సందేశం పంపించ గలిగాడు. మార్కోనీ రేడియో ప్రసారానికి సంబంధించిన పరిశోధనల్ని అవిశ్రాంతంగా కొనసాగించాడు. లిస్బన్ వద్ద సముద్ర తీరంలో వైర్ లెస్ పరికరాల్ని అమర్చి 300 మైళ్ళ దూరం దాకా సంభాషణల్ని ప్రసారం చేయగలిగాడు. కొన్ని నెలల లోపే ప్రపంచంలో కెల్లా తొలి ప్రసార కేంద్రం (%ఎతీశ్శుఃస ఝర్‌ఉఅస్త్ర ర్ఝ్‌ఉశీఅ%) పిట్స్ బర్గ్ లో స్థాపించ బడింది. అమెరికా అధ్యక్షుడిగా హార్డింగ్ ఎన్నికయ్యాడన్న వార్తను తొలి ప్రసారంలో ప్రకటించటంతో 1920 నవంబరు 2 వ తేదీన కార్యక్రమాలు ప్రారంభ మైనాయి. 1922 మే నెలలో 100 వాట్ల సామర్థ్యం గల రేడియో ప్రసార కేంద్రాన్ని లండనులో స్థాపించారు.1922 నవంబరులో బ్రిటనులో ప్రసార హక్కులు గల ఏకైక సంస్థ బి.బి. సి. నవంబరు 14 నుంచి లండను కేంద్రం రోజువారీ ప్రసారాలు ప్రారంభించింది. అమెరికా బెల్ టెలిఫోన్ ప్రయోగ శాలల్లో పనిచేసే పరిశోధక బృందం తొలి ట్రాన్సిస్టర్ 1948 లో తయారు చేసింది.బాంబే ప్రెసిడెన్సీ రేడియో క్లబ్, ఇతర రేడియో క్లబ్‌ల కార్యక్రమాలతో బ్రిటిష్ రాజ్ సమయంలో జూన్ 1923 లో భారత దేశంలో ప్రసారం ప్రారంభమైంది. 1927 జూలై 23 న జరిగిన ఒక ఒప్పందం ప్రకారం, ప్రైవేట్ ఇండియన్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ లిమిటెడ్ (ఐబిసి) రెండు రేడియో స్టేషన్లను నిర్వహించడానికి అధికారం ఇచ్చింది: 1927 జూలై 23 న ప్రారంభమైన బొంబాయి స్టేషన్, కలకత్తా స్టేషన్ 1927 ఆగస్టు 26 న ప్రారంభమైంది. 1930 మార్చి 1 న కంపెనీ పరిసమాప్తిలోకి వెళ్లింది. ప్రభుత్వం ప్రసార సదుపాయాలను స్వాధీనం చేసుకుంది, 1930 ఏప్రిల్ 1 న రెండు సంవత్సరాల పాటు ప్రయోగాత్మక ప్రాతిపదికన ఇండియన్ స్టేట్ బ్రాడ్కాస్టింగ్ సర్వీస్ ను ప్రారంభించింది. 1936 జూన్ 8 న ఆల్ ఇండియా రేడియోగా మారింది.

# బెల్లంపల్లిమైనార్టీ ఇంటర్ విద్యార్థినికి సన్మానించిన వన్ టౌన్ సిఐ దేవయ్య






**బెల్లంపల్లి,ఏప్రిల్ 24 (సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణ కేంద్రంలోని మైనార్టీ కళాశాల గురుకుల ఇంటర్మీడియట్ విద్యార్థిని ప్రతిభ సాధించిన ఎంపీసీ విద్యార్థిని జునేరా సభా 1000 మార్కులకు 976 మార్కులు సాధించింది.మహేక్ నాజీమా ఇంటర్మీడియట్ బైపిసి మొదటి సంవత్సరం 440 మార్కులకు 424 మార్కులు సాధించింది.వారికి తాజ్ బాబా సేవ సమితి ఆధ్వర్యంలో విద్యార్థినికి బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ దేవయ్యతో ప్రతిభ సాధించిన విద్యార్థినికి శాలువాతో సత్కరించడం జరిగింది. తనంతరం తాజ్ బాబా వ్యవస్థాపక అధ్యక్షులు ఉస్మాన్ మాట్లాడుతూ...విద్యతోనే భవిష్యత్తు ఉంటుందని విద్య వల్ల ఉన్నత శిఖరాలకు అవిరోధించవచ్చని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు ప్రోత్సహిస్తున్న బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ దేవయ్యకి మైనార్టీ ప్రిన్సిపాల్ నీలిమ,లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాజ్ బాబా సేవా సమితి సభ్యులు ఉమేర్ నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను అర్హులకు కేటాయించాలి





**ఎంసిపిఐ(యు) పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని సబ్బనిరాజేంద్రప్రసాద్,సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్**

**బెల్లంపల్లి,ఏప్రిల్ 24 (సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని ఆర్డీవో,మున్సిపల్ కార్యాలయాలలో ఎంసిపిఐ(యు)పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ ఆధ్వర్యంలో నిజమైన అర్హులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఏవో కృష్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ... ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం పేర్ల జాబితాలో అర్హుల పేర్లు కాకుండా అనర్హుల పేర్లు వచ్చాయని,పారదర్శకత లేకుండా కొంతమంది అధికారులు సర్వే నిర్వహించారని తెలిపారు. కొంతమంది కమిటీ నాయకులు ఏ పేరు చెప్తే ఆ పేర్లను మాత్రమే జాబితాలో పొందుపరిచారని దీనివల్ల నిజమైన అర్హులకు అన్యాయం జరిగిందని సూచించారు. కూలి నాలి చేసుకునే వాళ్లకు తప్ప సింగరేణి రిటైర్మెంట్ కార్మికుల వ్యవసాయ భూములు కలిగిన వాళ్ల, సొంత ఇల్లు ఉన్న వారి పేర్లను కూడా ఈ లిస్టులో చేర్చారని,ఎన్నో ఏళ్ల నుండి అద్దె రూములలో నివసిస్తున్న వారి పేర్లు మాత్రం ఈ జాబితాలో రాలేదని,ఇందిరమ్మ ఇండ్ల విషయాలలో చాలామంది నాయకులు పైరవీలు చేస్తూ అమాయక ప్రజల నుండి డబ్బులు దండుకుందామని ఆలోచనలో ఉన్నారని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అర్హులకు కాకుండా అనర్హుల పేర్లు నమోదు చేసిన సర్వే అధికారులపై వారిపై ఒత్తిడి తెచ్చి పేర్లు నమోదు చేసేలా చేసిన నాయకులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని,నిజమైన అర్హులను ఎంపిక చేయాలని వారి కోరారు.వారి వద్ద నుండి సెల్ఫ్ డిక్లరేషన్ తీసుకొని సంబంధిత అధికారులు ఎంక్వయిరీ చేసి తప్పుడు సమాచారం అందించిన వారిపై తగు చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఎటువంటి ప్రభుత్వ పథకాలకు అర్హులు కాకుండా వారిపై అనర్హత వేటు వేయాలని,అప్పుడే నిజమైన అర్హులు లబ్ధి పొందుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ యు పార్టీ పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిగూడలో క్రికెట్ కోచింగ్ స్టేడియాన్ని ప్రారంభించిన పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,ఏప్రిల్ 24 (సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గంలోని కాప్రా ఎల్లారెడ్డిగూడలో క్రికెట్ కోచింగ్ స్టేడియాన్ని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.టర్నింగ్ పాయింట్ క్రికెట్ ఆరిన అకాడమీ,శ్రీనివాస్ యాదవ్,రాకేష్ యాదవ్ ఆధ్వర్యంలో క్రికెట్ మైదానాన్ని ఎల్లారెడ్డిగూడలో ఏర్పాటు చేశారు.గురువారం జరిగిన మైదాన ప్రారంభోత్సవానికి పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి,డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పూర్ణయాదవ్,డివిజన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జి.అరుణ్ కిరణ్




సీనియర్ కాంగ్రెస్ నాయకులు పవన్ కుమార్ పడమటి మల్లారెడ్డి,సాయికిరణ్ యాదవ్ జి సత్యనారాయణ,టి శ్రీహరి,మనోజ్ కుమార్ సంతోష్ చారి,కొబ్బనూరి నాగరాజు నాగరాజు యాదవ్, నరేందర్ గౌడ్ శ్రీకాంత్ గౌడ్



శివకుమార్,సురేందర్ రెడ్డి సోమనాథ్, ప్రదీప్ సిద్ధిక్ వినోద్ అహ్మద్ ఈశ్వర్ యాదవ్ మల్లికార్జున యాదవ్,సుధాకర్ యాదవ్, అల్లాడి కుమార్ యాదవ్,సతీష్ యాదవ్,ఉప్పల్ అవినాష్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ బండి కొమురయ్య యాదవ్ 11వ వర్ధంతి..




**బెల్లంపల్లి,ఏప్రిల్ 24 (సూర్యరేఖ)**బండి కొమురయ్య యాదవ్ 11వ వర్ధంతిని పురస్కరించుకొని వారి కుమారులు టిపిసిసి ఓబీసీ స్టేట్ వైస్ చైర్మన్ 13వ వార్డు,మాజీ కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు బండి సదానందం,లు ఘన నివాళులర్పించారు.వారి స్మృతులను,సేవలను స్మరించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కుమారులు బండి రాజ్ కుమార్, బండి తిరుపతి,కుమార్తెలు నాగన వేణి కమల, రాజేశ్వరి,పద్మ,అల్లుడు నాగనవేణి ఐలయ్య కోడలు మనుమలు తదితర కుటుంబ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

## నాచారంలో రూ.70 లక్షల వ్యహంతో సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,ఏప్రిల్ 24 (సూర్యరేఖ)**నాచారంలోని పాత గ్రామంలో ఇదివరకు రూ.54 లక్షలతో సిమెంటు రోడ్డు నిర్మాణాలు చేపట్టడం జరిగింది. మిగిలిన సిమెంట్ రోడ్డు నిర్మాణానికి గురువారం రూ.50 లక్షల మంజూరు చేయించడం జరిగింది.రవీంద్రనగర్ సాయిబాబాగుడి కమాన్ నుండి సుమారు 200 మీటర్ల మేర పాడైన రోడ్డు స్థానంలో రూ.20 లక్షలతో నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ బాలకృష్ణ, అసిస్టెంట్ ఇంజనీర్ కీర్తి,వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, కాలనీవాసులు,బారాస పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కలుషిత నీటి సమస్యను పరిష్కరించిన ఆకారపు అరుణ్ పటేల్..



**ఉప్పల్,ఏప్రిల్ 24 (సూర్యరేఖ)**రామంతపూర్ వెంకట్ రెడ్డినగర్ బిళ్ళకంటి యాదయ్య హెూటల్ సమీపంలోని నివాసాలకు గత కొన్ని రోజులుగా తాగే మంచినీటిలో డ్రైనేజీ,మురికి నీరు కలుషితమై రావడం వలన చిన్న పిల్లలకి వైరల్ ఇన్ఫెక్షన్ కు లోనయ్యారు.ఆ ప్రాంతవాసులు ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ దృష్టికి సమస్యలు తీసుకువచ్చి పరిష్కరించాలని కోరారు.సంబంధిత జలమండలి అధికారులతో మాట్లాడి కలుషిత నీటి సరఫరా కాకుండా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.స్పందించిన అధికారులు మంచినీరు కలుషితమవుతున్న ప్రాంతాన్ని గుర్తించి నూతన పైప్లైన్ వేసి మంచి నీటి సరఫరా చేస్తున్నారు.దగ్గరుండి పనులను అరుణ్ పటేల్ పర్యవేక్షించారు.మంచినీరు కలుషితం కాకుండా శాశ్వత చర్యలు చేపట్టిన జలమండలి అధికారులకు, ఆకారపు అరుణ్ పటేల్ కు కాలనీవాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కార్మికులకు అండగా ఉంటా





**ఉప్పల్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,ఏప్రిల్ 24 (సూర్యరేఖ)**మల్లాపూర్ డివిజన్ లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ మొదటి వార్షికత్సవ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. యూనియన్ అధ్యక్షుడు వేముల మారయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి,డిపిఎస్ స్కూల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మధుగౌడ్ నాయకులు నగేష్,రాందాస్, అశోక్ రజిత స్వర్ణలత,నాగమణి,బీఆర్ టియు నాయకులు రామాంజనేయులు,సాతం రమేష్ మారుతీరావు యాకస్వామి,లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ. ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో పనిచేసే నాన్ టీచింగ్ స్టాఫ్ డ్రైవర్లు స్వీపర్లు అటెండర్లు తదితర కార్మికులకు యాజమాన్యంతో మాట్లాడి మెరుగైన వేతన ఒప్పందం చేస్తామని ఆరోగ్య భీమా సౌకార్యం కల్పించడానికి కృషి చేస్తానని తెలిపారు. అన్ని రకాల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్మికులకు స్థానిక సమస్యలు కూడ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. యూనియన్ అద్యక్షులు వేముల మారయ్య మాట్లాడుతూ.. కార్మికులకు అందుబాతులో ఉంటూ ఎమ్మెల్యే సహకారంతో సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# రామంతాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన





**పహల్గాం దాడి మృతులకు నివాళి..**
**పాకిస్తాన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేసిన కాంగ్రెస్ శ్రేణులు..**

**ఉప్పల్,ఏప్రిల్ 24(సూర్యరేఖ)** కాశ్మీర్‌లోని పహల్గాంలో టూరిస్టులపై ఉగ్రదాడిని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బాధ్యుడు మందుముల పరమేశ్వర్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఉగ్ర మూఖల దాడిలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఉగ్రదాడిని ఖండిస్తూ మృతులకు నివాళిగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి రామంతాపూర్ భారీ ఎత్తున కాగడాల ప్రదర్శన చేపట్టారు. ప్రశాంతంగా ఉన్న కాశ్మీర్ లోయలో ఉగ్రవాదులు దాడి చేయడం హేయమైన చర్యగా ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఉగ్ర మూఖలు చేసిన చీకటి దాడిలో అమాయకులు మృతి చెందారన్నారు. మృతుల కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. దొంగ దెబ్బ తీసిన ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోసారి ఇలాంటి ఘటనలు జరుగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తోఫిక్ ,ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ రఫిక్,సుర్వి మురళి గౌడ్,వాళ్ళపు శ్రీకాంత్ యాదవ్ హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు విజయ్ జలీల్ పాష,గరిక సుధాకర్,పేట మురళి ముదిరాజ్ ఉపేందర్ రెడ్డి,సందీప్,నామ్ రాజీ రెడ్డి సతీష్ గౌడ్,ముత్యాల బాబు ముత్యాల జంగయ్య,అజ్మత్ పాషా,సతీష్ గౌడ్, బుక్కా సురేష్ భాస్కర గంగా పుత్ర అశోక్ సందీప్ భాస్కర్ షాగా శ్రీధర్ సచీన్ కాషమల్ల శంకర్ శోభ అంబిక గాయత్రి చింటు నాగమల్లయ కే.స్వామి జీ స్వామి షకీల్ అలీమ్ లూకాస్ సత్తిరెడ్డి అరుణ్ సాయిఎస్ జంగయ్య సత్తాన్న, సలీం పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషక ఆహార మహోత్సవాలు



**నిజాంపేట,ఏప్రిల్24(సూర్యరేఖ)**మండల కేంద్రంలో గురువారం శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మి అధ్యక్షతన పోషన్ పక్వడా,బేటీ బచావో -భేటీ పడవో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎంపీడీవో రాజిరెడ్డి, తహసిల్దార్ రమ్యశ్రీ,ఐసిడిసి సూపర్వైజర్ స్వరూప, హాజరై జ్యోతి ప్రజ్వాలన చేపట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మొదటి వెయ్యి రోజుల ప్రాముఖ్యత, పోషకహారం వలన కలిగే లాభాలు ఆడపిల్లల పైన జరిగే అఘాయిత్యాల బాల్య వివాహలపై అవగాహన కల్పించారు. అంగన్వాడి పిల్లలకు పోషకాహారం బాలామృతం వంటి బలమైన ఆహార పదార్థాలను అందించి అంగన్వాడి సెంటర్ అభివృద్ధి చెందుతున్నాయన్నారు. త్రిబుల్ (ఎ) మాదిరిగా అంగన్వాడి ఆశవర్కర్ ఏఎన్ఎంలు,ప్రతిరోజు మహిళలకు అంగన్వాడి పిల్లలకు అనేక సేవలను అందించి ముందు వరుసలో ఉంటూ ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు. అనంతరం శ్రీమంతాలు, అన్నప్రాసన అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించి కార్యక్రమానికి వచ్చిన అతిథులను సన్మానించారు. ఈకార్యక్రమంలో చిన్నారుల నాట్య ప్రదర్శన ఆకర్షించింది. మండలంలో ఉత్తమ అంగన్వాడి టీచర్‌గా ఎంపికైన నందగోకుల్ జ్యోతిని అభినందించి మెమోటోస్ అందజేశారు. ఈ కార్య క్రమంలో డాక్టర్ హరిప్రియ,ఎంపీఓ ప్రవీణ్, చేగుంట సిడిపిఓ షైనీ భారతి,జిల్లా కో-ఆర్డినేటర్ సంతోష్ కార్యదర్శులు నర్సింలు,వెంకట నరసిం హారెడ్డి ఏఎన్ఎంలు, అంగన్వాడి టీచర్లు,ఆశా వర్కర్లు గర్భిణీ స్త్రీలు, బాలింతలు,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులపై ఉక్కు పాదం మోపుతున్న ప్రభుత్వం..

**బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు చల్మెటి నాగరాజు**



**నిజాంపేట,ఏప్రిల్24(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావును మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు అసభ్యకర పదజాలం వాడినందుకు ఆయనకు దీటుగా మండల పరిధిలోని కల్వకుంట పిఎసిఎస్ చైర్మన్ అందే కొండల్ రెడ్డి ధీటుగా సమాధానం చెప్పినందుకు ఆయనపై కాంగ్రెస్ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఇది ఎంతవరకు సమంజసం అని నిజాంపేట గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్మేటినాగరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమా చేసిన ఉద్యమకారుల పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షగట్టి కేసులు పెడుతుందని అన్నారు. ఇలాంటి కేసులకు ఎవరు భయపడరని,గతంలో ఇలాంటి కేసులను ఎన్నో ఎదుర్కొన్నామన్నారు. భవిష్యత్తులో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని మేము కూడా కాంగ్రెస్ నాయకులకు తగిన రీతిలో బుద్ధి చెప్తాం అన్నారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు కేసులు పెట్టించడం కాదని,అభివృద్ధి చేసి చూపెట్టాలన్నారు. ఇప్పటికీ మండలంలో కొత్తగా ఏమి కట్టించారో చూపెట్టాలన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విడుదల చేసిన డబ్బులతోనే మండలంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని,కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పరిపాలనలో చేసిందేమీ లేదన్నారు. ఇకనైనా స్థానిక ఎమ్మెల్యే వయస్సుకు తగ్గట్టుగా వ్యవహరించాలని పెద్ద చిన్న తేడా లేకుండా వ్యవహరిస్తే ప్రజలే రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం..



**నిజాంపేట,ఏప్రిల్24(సూర్యరేఖ)**మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన పోశవ్వ ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కంఠరెడ్డి తిరుపతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో దయ హృదయంతో స్పందించి మృతురాలి కుటుంబానికి ఆయన సన్నిహితుల ద్వారా రూ 5 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కో-ఆప్షన్ నెంబర్ మొహమ్మద్ గౌస్,దుబ్బరాజా గౌడ్,యాదగిరి అంజా గౌడ్,వార్డ్ మెంబర్ దొంతరమైన బాలరాజు,భూమయ్య, పోచయ్య స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం..



**నిజాంపేట,ఏప్రిల్24(సూర్యరేఖ)**మండల పరిధిలోని కాసింపూర్ గ్రామంలో గురువారం శ్రీ కాశీ విశ్వనాథ అభయాంజనేయ స్వామి 18 వ వార్షికోత్సవంలో భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా చేపట్టామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం అభయాంజనేయ స్వామి ఆలయంలో పుణ్యావచనం,గణపతి హోమం,అభిషేకకార్యక్రమాలతో పాటు శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించామని ఈ కళ్యాణ మహోత్సవంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొమురయ్య నారగౌడ్ నర్సింలు,పెద్ద నారాగౌడ్, యాదగిరి,బిక్షపతి కనకరాజు దావీజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతితో భూ సమస్యలకు పరిష్కారం







**ప్రతి రైతు భూభారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలి..**
**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**నిజాంపేటఏప్రిల్24(సూర్యరేఖ)**మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం భూ భారతి 2025 పై రైతు అవగాహన సదస్సు కార్యక్రమం తహసిల్దార్ రమ్య శ్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మెదక్ ఆర్డీవో రమాదేవి,హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కా రానికి భూభారతి చట్టం తీసుకొచ్చిందన్నారు. రైతులందరికీ అనుకూలంగా ఉండే భూ భారతిని ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో అవగాహన సదస్సు నిర్వహిస్తుందన్నారు.రెవెన్యూ శాఖ పక్షాన గతంలో ఉన్న ధరణి ద్వారా ఎలా నష్టం జరిగిందో ఇప్పుడు కొత్తగా భూ భారతి చట్టాని తీసుకొచ్చింది.భూ భారతి చట్టంలో రికార్డుల్లో సవరణ చేయడానికి ఆప్షన్ ఉంది ప్రజావాణిలో ధరణిలో తప్పు పడిన పేర్లు తొలగిం చే ప్రయత్నం చేసిన కాలేదు.ఇప్పుడు తప్పుగా వచ్చిన రికార్డులు ఉన్న పేరు ఇద్దరిని పిలిచి నెల రోజుల్లో సమస్య పరిష్కారం చేయవ చ్చు..భూమి అంటేనే ఆత్మగౌరవం అలాంటి భూమి వివాదాల్లో ఉండడం తదితర అంశాల పరిష్కారానికి ఈ చట్టం ఉపయోగపడుతుందన్నా రు. మ్యుటేషన్ రిజిస్ట్రేషన్ ఫోర్జరీ,కబ్జా లాంటివి తహశీల్దార్ ఆర్డీవో,కలెక్టర్ స్థాయిలో అయిపో తుందని తెలిపారు.భూ రికార్డుల్లో ఎవరి పేరు ఉంది. ప్రభుత్వ భూమిగా ఎలా మారింది,అసైన్డ్ భూమిగా ఎలా మారింది అనే దానిపై ఈ చట్టంలో అన్ని రికార్డులు పహాని తదితర కాపీలు తీసుకోవచ్చు అని సుదీర్ఘంగా వివరించారు. ఇకనుండి ప్రతి ఏడాది గ్రామ లెక్కలలో మోటివేషన్ జరుగుతుంద ని జరిగిన ప్రతిసారి మార్పులు జరుగుతాయి అన్నారు. దరఖాస్తులు పరిష్కరిస్తామని తెలిపారు. భూభారత్ చట్టం ద్వారా రైతులు భూమి రికార్డులో భద్రంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ రాజిరెడ్డి వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి,ఆర్ఐలు ప్రీతి ఇమాద్ ఏపీఎం ప్రవీణ్,మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి డిపిఆర్ఓ రామచంద్ర రాజు,ఏఈఓలు శ్రీలత రమ్య మౌనిక కాంగ్రెస్ నాయకులు పంచ మహేందర్ నసిరుద్దీన్ లింగంగౌడ్,వెంకటేష్ గౌడ్ రవీందర్ రెడ్డి మధు సూదన్ రెడ్డి,లక్ష్మా గౌడ్ రామచందర్ నాయక్ శ్రీనివాస్ నాయక్ సామల మహేష్ నాగరాజు ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు,వివిధ గ్రామాల కార్యదర్శిలు రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# టీజీ ఈజాక్ మంచిర్యాల జిల్లా కార్యవర్గం ఎన్నిక








**మంచిర్యాల టౌన్,ఏప్రిల్ 24(సూర్యరేఖ)** మంచి ర్యాల జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్ లో టీజీ ఈజాక్ మంచిర్యాల జిల్లా కార్యవర్గం ఎన్నిక గురువారం జరిగింది.చైర్మన్ గా గడియారం శ్రీహరి, జనరల్ సెక్రటరీగా కే.వనజారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అడిషనల్ సెక్రటరీ జనరల్ కే.శంకర్, కో చైర్మన్లు జీ.చక్రపాణి,ఎల్ కృష్ణా బి.వెంకటేశ్వర్లు ఎ. సుభాష్ జీ.సుమిత్ పి.సంజీవ్,ఎ.రమేష్,డి. వేణుగోపాల్ పి.సత్తయ్య ప్రభాకర్,శ్రీపతి బాపురావు, పొన్న మల్లయ్య దుర్గా ప్రసాద్ కేవీ.ఎల్ఎన్ మూర్తి, రాజేశ్వర్ డిప్యూటీ చైర్మన్లు భూముల రామ్మోహన్, ఎ.సుధాకర్,వైస్ చైర్మన్లుగా మోహన్,రాజవేణు, చీపెల్లి బాపు బి.మనోజ్,ఎం.జయ కృష్ణ,ఎస్. గంగాధర్,బి రవీందర్,ఎస్.కిషన్,ఎస్.బాలకిషన్ రావు ఆర్.రవి కిరణ్,బి.శ్రావణ్ కుమార్ ఎ.సునీత, ఎన్.గోపాల్ మోసిన్ అహ్మద్ బి.వెంకటరమణ, ఫైనాన్స్ సెక్రటరీగా ఎ.సతీష్ కుమార్,పబ్లిసిటీ సెక్రటరీగా జే.రామ్ కుమార్ సెక్రెటరీలుగా అజార్, తిరుపతి వెంకటేశం లను ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు వెల్లడించారు. నూతనంగా ఎన్నికైన టీజీఈ జాక్ మంచిర్యాల జిల్లా చైర్మన్,సెక్రటరీ జనరల్ కార్యవర్గ సభ్యులకు ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.

## మిట్టకోడూర్ పాటశాలలో విద్యార్థులు సమ్మర్ క్యాంపును సభ్యులను చేసుకోండి..








**పరిగి ఏప్రిల్ 24 (సూర్యరేఖ)** ప్రభుత్వ పాఠశాలలో బుదవారం అకడమిక్ సంవత్సరం పూర్తి అవ్వడంతో వికారాబాద్ జిల్లా పరిగి మండలం మిట్టకోడూర్ గ్రామంలో గురువారం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎండి. ఉస్మాన్ అలీ ఆధ్వర్యంలో శిక్షణ ఫౌండేషన్ తరపునుండి సమ్మర్ క్యాంప్ ని రుబ్బిన కాట్ చేసి ప్రారంభించడం జరిగింది.అనంతరం ప్రధానోపాధ్యాయులు ఎండి ఉస్మాన్ అలీ మాట్లాడుతూ... చిన్నారి విద్యార్థులకు వేసవి సెలవులు రావడంతో విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వీళ్ళకి తీయాలని ఉద్దేశంతో ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు పాఠశాల ప్రాంగణంలో విద్య,ఆట పోటీలు,వారిలో దాగి ఉన్న నైపుణ్య విలువలను,వెలికి తీసే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు.విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామ ప్రజలు సహకరించి విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పడాలని వివరించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణ,శిక్షణ ఫౌండేషన్ ఉపాధ్యాయులు హనుమయ్య,మాజీ ఎంపిటిసి హైరబి జహంగీర్,మహిళా సంఘం అధ్యక్షురాలు అనిత,విద్యార్థుల తల్లిదండ్రు లు ప్రభు,గ్రామ యువత వేమన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడికి నిరసనగా విధులు బహిష్కరించిన న్యాయవాదులు

**నల్ల బ్యాడ్జీలతో కోర్టు ఆవరణలో నిరసన**



**బెల్లంపల్లి,ఏప్రిల్ 24 (సూర్యరేఖ)**తెలంగాణ కేసరి,బెల్లంపల్లి నియోజక వర్గ ప్రతినిథి, ఏప్రిల్ 24: జమ్ము కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడికి నిరసనగా బెల్లంపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నల్ల బ్యాడ్జీల తో నిరసన తెలిపారు.గురువారం న్యాయవాదులు విధులు బహిష్కరించి నల్ల బ్యాడ్జీలతో కోర్టు ఆవరణలో నిరసన తెలిపారు. పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చంపడాన్ని ఖండించారు.ఈ ఘాతుకానికి పాల్పడిన ఉగ్రవాదులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఉగ్రవాదుల దాడిలో మృతులకు న్యాయవాదులు తమ ప్రగాఢ సంతాపం ప్రకటించారు ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శివ కుమార్,ప్రధాన కార్యదర్శి చేను రవికుమార్,సీనియర్ న్యాయవాదులు గోపి కిషర్ సింగ్,ఎల్.రాము,పసుల సురేష్,అశోక్,సంగతి రాజేష్, తది తరులు పాల్గొన్నారు.

## ఆధార్ ఇక్కడ..రేషన్ కార్డు ఎక్కడ.?

**ఆధార్ ఒకే దగ్గర ఉండాలి.**
**రెండు చోట్ల ఉంటే సంక్షేమ పథకాలు దూరం అవుతాయి..**
**రామాయంపేట తహసిల్దార్ రజని కుమారి..**



**రామాయంపేట,ఏప్రిల్ 24 (సూర్యరేఖ)** చాలామందికి ఆధార్ కార్డులు రెండు చోట్ల ఉండడం వల్ల ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అందలేకపోయే సమస్య ఉందని రామాయంపేట తాహసిల్దార్ రజనీ కు మారి అన్నారు.ఇటీవల కాలంలో రేషన్ కార్డులు మార్పులు చేర్పులు కొత్త పేర్లు నమోదు చేయడంలో ఇలాంటి సమస్య ఉంటే వాళ్ళకే ఇబ్బందు లు ఎదురవుతాయని పేర్కొన్నారు. అంతేకాకుండా ఇందిరమ్మ ఇండ్లు మంజూ రులో కూడా ఆధార్ కార్డులు రెండు చోట్ల ఉండడం వల్ల చాలామందికి రాలేకపోయాయని తెలిపారు. ఎక్కడైనా సరే రెండు చోట్ల కాకుండా ఒకేచోట ఆధార్ కార్డు అడ్రస్ నమోదు చేసుకోవాలని అన్నారు. ఆధార్ కార్డు ఒకేచోట ఉంచుకుంటే అన్ని పథకాలకు అర్హులవుతారని తెలిపారు.

## రామాయంపేట కొనుగోలు కేంద్రాలను సందర్శించిన తాసిల్దార్ రజనీకుమారి



**రామాయంపేట,ఏప్రిల్ 24 (సూర్యరేఖ)**రామాయంపేట మండల పరిధి లోని పలు కొనుగోలు కేంద్రాలను మండల తహసిల్దార్ రజనీ కుమారి పరిశీలించారు.మండల పరిధిలోని అక్కన్నపేట్, కోనాపూర్ కొనుగోలు కేంద్రాలను పరిశీలించి సెంటర్ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.ఆమె మాట్లాడుతూ...రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రా ల్లో విక్రయించాలని సూచించారు.దళారులను నమ్మి మోసపోవద్దన్నారు.

## తాళ్ళగడ్డ రాజలింగయ్య కబ్బడి స్టేడియంలోని వాలీబాల్ పిచ్ కు పూజలు చేసిన

**భాజపా సెంట్రల్ జోన్ గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ**



**మెహిదీపట్నం.ఏప్రిల్ 24 (సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ డివిజన్ తాళ్ళగడ్డ రాజ లింగయ్య కబ్బడి స్టేడియంలో నూతనం గా ఏర్పాటు చేసిన వాలీబాల్ పిచ్ కు భాజపా సెంట్రల్ జోన్ గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ పూజ లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశోక్ యాదవ్, ఆనంద్ యాదవ్, మధుసూదన్ యాదవ్ లక్ష్మికాంత్ యాదవ్,కిషోర్ యాదవ్ సందేష్ యాదవ్,అబ్దుల్ ఖలీల్ తదితరులు.

# హన్వీ పుట్టినరోజు సందర్భంగా పేద కుటుంబాలకు సరుకుల పంపిణీ





**మందమర్రి,ఏప్రిల్ 24(సూర్యరేఖ)** అంద్లూరి సింధూజ - సురేష్ దంపుతుల కుమార్తె హాన్వి జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం పట్టణంలోని జంగంపల్లి ఓదెలు,మండలంలోని మామిడిగట్టు గ్రామంలోని కొత్తపల్లి రాజక్క ఇరువురు పేద కుటుంబాలకు ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సొసైటీ వ్యవస్థాపక ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్,జిల్లా అధ్యక్షుడు నందిపాట రాజ్ కుమార్,లు మాట్లాడుతూ... కొత్తపల్లి రాజక్క భర్త అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా జంగంపల్లి ఓదెలు ఆర్థిక పరిస్థితి బాగాలేక కటిక పేదరికంలో వారి కుటుంబ సభ్యులు జీవిస్తున్నారని తెలిపారు. హాన్వి పుట్టినరోజు సందర్భంగా ఆమె తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులతో కలిసి నిరుపేదలకు నిత్యవసరకులు అందజేయడం అభినందనీయమని తెలిపారు.ఈ సందర్భంగా చిన్నారి హాన్వికి హర్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వీరి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ వారి పెళ్లి రోజు,పుట్టినరోజు వేడుకల సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.పెళ్లి రోజు పుట్టినరోజు వేడుకలు ఉన్నప్పుడు తమ సొసైటీనీ సంప్రదిస్తే వారి వంతుగా, తామే పేద ప్రజలకు సహాయం చేస్తామని తెలిపారు. దేశంలో ఎంతోమంది ఆకలితో అలమటించిపోతున్నారని వారందరికీ మనమంతా కలిసి ఆహారం అందించి,దేశంలో ఆకలి మరణం లేకుండా చేద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాన్ని సహకరించిన హాన్వీ తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు సొసైటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు జావిద్ పాషా,లోబో చింటూ చందు సంజయ్,రాజ్ కుమార్,సాయి తేజ,లు పాల్గొన్నారు.

# ఆ మహనీయుని ఆశయాల సాధన బీజేపీ,నరేంద్ర మోదీతో సాధ్యం

**బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్**




**కామారెడ్డి,ఏప్రిల్ 24(సూర్యరేఖ)** భారత రత్న,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఆ మహనీయుని జీవిత చరిత్రపై జిల్లా కేంద్రంలోని రోటరీ క్లబ్ భవనంలో జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అధ్యక్షతన జిల్లా సదస్సు నిర్వహించడం జరిగింది.మొదట మొన్న కాశ్మీర్ లో ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వారికి సంతాపం తెలియజేస్తూ మౌనం పాటించడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర గురించి గ్రామ గ్రామాన,వాడ వాడలో సమావేశాలు పెట్టి వివరించాలని అన్నారు.ప్రతి ఒక్కరు తెలుసుకోవలసిన చరిత్ర ఆ మహనీయునిది అని ప్రతి బీజేపీ కార్యకర్త ఈ విషయంలో ముందుకు రావాలని అన్నారు.చిన్న నాటి నుండి ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి ప్రపంచంలోనే అతి పెద్ద భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించే స్థాయికి ఎదగటంలో ఆయన జీవితం గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవలసిన అవసరం ఉందని అన్నారు. ముఖ్యవక్తగా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ... స్వతంత్రం అనంతరం లోకసభ ఎన్నికల్లో అంబేద్కర్ ని ఓడించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని,తమ కుటుంబ సభ్యులకు భారత రత్నలు ఇప్పించుకున్న చరిత్ర కలిగిన నెహ్రూ కుటుంబ సభ్యులులకు అంబేద్కర్ కి భారత రత్న ఇవ్వడానికి కూడా మనసు రాలేదనీ అన్నారు. బీజేపీ సంకీర్ణంలోని ప్రభుత్వం వారికి భారత రత్న ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం ఏర్పాటు అయ్యే వరకు కూడా పార్లమెంట్ భవనంలో ఆ మహనీయుని విగ్రహం లేదని,ఆయన విగ్రహాన్ని పార్లమెంట్లో ప్రతిష్టించిన చరిత్ర బీజేపీది అని గుర్తు చేశారు.ఆ మహనీయుని ఆశయాల సాధన బీజేపీ, నరేంద్ర మోదీతో సాధ్యం అని అన్నారు.

## తెలంగాణను భూవివాద రహిత రాష్ట్రంగా మార్చడమే కాంగ్రెస్ ధ్యేయం..

**ఉమ్మడి రాష్ట్ర ఎస్సీ సేల్ మాజీ చైర్మన్**

**అయిందాల మిత్రకృష్ణ**



**మెహిదీపట్నం,ఏప్రిల్ 24 (సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రంను భూవివాద రహిత రాష్ట్రంగా మార్చడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు,ఉమ్మడి రాష్ట్ర ఎస్సీ సేల్ మాజీ చైర్మన్ ఆయిందాల మిత్ర కృష్ణ అన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మిత్రకృష్ణ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంను భూవివాద రహిత రాష్ట్రంగా మార్చడం కోసమే భూ భారతి చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిందని అన్నారు.తమ ప్రభుత్వం తెచ్చిన భూ భారతి చట్టం దేశంలోనే రోల్ మాడల్ గా నిలుస్తుందని దీమా వ్యక్తం చేశారు.గతంలో గల ధరణిలో రైతుల వివరాలు తప్పుగా నమోదు అయ్యాయని,వాటిని సవరించుకోవడాని కాళ్ళ చెప్పులు అరిగేలా రైతులు కార్యాలయాల చుట్టు తిరిగినా పరిష్కారం కాలెదని ఆవేదన వ్యక్తం చేశారు.భూ భారతీ బిల్లు అసెంబ్లీలో పెడితే తమ బండారం బయట పడుతుందాని అడ్డుకునే ప్రయత్నం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.పేదలకు అండగా ఉండేందుకు భూ భారతీ చట్ట తీసుకురావడం జరిగిందన్నారు.ధరణి అమలులో ఉన్నప్పుడు అధికారుల వద్దకు ప్రజలు వేళ్ళాల్సి వచ్చేదని,ఇప్పుడు అధికారులే ప్రజల వద్దకు వస్తున్నారని,ఒక్క రూపాయి ఖర్చు లేకుండా దరఖాస్తు చేసే అవకాశం వచ్చిందని అన్నారు.కోర్టు కేసులో లేని భుముల సమస్యలను భూ భారతి ద్వారా పరిష్కరం చూపుతామని మిత్రకృష్ణ సూచించారు.

## సంచలన స్టేట్ ర్యాంకులతో అరస్తు కాలేజ్ అరంగేట్రం..



**మెహిదీపట్నం,ఏప్రిల్ 24 (సూర్యరేఖ)** ఇంటర్ మార్చి పబ్లిక్ పరీక్షా స్టేట్ ఫలితాలలో సీఈసీలో ఫస్ట్(494/500),బైపిసి లో స్టేట్ 3వ (435/440) స్టేట్ 6వ,స్టేట్ 9వ,ఎంపీసీలో స్టేట్ 10వ ర్యాంకులను సాధించి ఆరంభ సంవత్సరంలోనే ఆసిఫ్ నగర్ మండలం కార్వాన్ లోని అరస్తు జూనియర్ కాలేజ్ విద్యారంగంలో తమ గమ్యాన్ని ఘనంగా చాటుకున్నట్లు ప్రిన్సిపాల్ ఆచార్య బ్రహ్మేంద్ర తెలిపారు.విద్యార్థుల తల్లిదండ్రులు తమపై ఉంచిన అపార నమ్మకంతో భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధిస్తామని చెప్పారు. ఎంపీసీలో 470 మార్కులకు గాను 400కు పైగా 12 మంది బైపిసిలో 440 మార్కులకు 400 మందికి పైగా 11 మంది సిఐసిలో 500 మార్కులకు 450 మందికి పైగా 11 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు పేర్కొన్నారు. ఎంపీసీ(ఐఐటి),బైపిసి(నీట్ ) ,సీఈసీ, ఎంఈసీ (సిఏ ఫౌండేషన్) కోర్సులకు సరైన ప్రణాళికతో ముందస్తు వ్యూహంతో సమర్ధత,అనుభవం కలిగిన అధ్యాపక బృందం, సిబ్బంది సహకారంతో విలువలతో కూడిన వ్యక్తిత్వ వికాస శిక్షణతో సైంటిఫిక్ ఫీల్డ్ ట్రిప్స్‌తో నిత్య నూతనంగా ముందుకు వెళుతున్నట్లు వెల్లడించారు.ఈ ఏడాది నుంచి బి.కామ్ జనరల్,బి.కామ్ కంప్యూటర్ కోర్సులతో డిగ్రీ కళాశాల ప్రారంభించనున్నట్లు ప్రిన్సిపాల్ ఆచార్య బ్రహ్మేంద్ర తెలిపారు.

## క్రీడా సంఘానికి సహకారం అందజేస్తా..

**సుభాష్ రెడ్డి**



**కామారెడ్డి,ఏప్రిల్ 24( సూర్యరేఖ)**క్రీడా సంఘానికి తన వంతు సహకారం అందజేస్తానని ప్రముఖ సంఘ సేవకుడు తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి అన్నారు.గురువారం కామారెడ్డి జిల్లా క్రీడా సంగం ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.రియల్ ఎస్టేట్ రంగంలో కామారెడ్డి తెలంగాణ రాష్ట్రంలో ముందుండాలని ఆయన అన్నారు.తాను కూడా కామారెడ్డి నియోజకవర్గంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశానని గుర్తు చేశారు.కామారెడ్డి రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ కు తన సంపూర్ణ సహకారం ఉంటుందని గుర్తు చేశారు.అనంతరం అధ్యక్షుడు లక్ష్మీనరస గౌడ్ మాట్లాడుతూ...క్రీడా సంఘ భవన నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.తన తోటి కార్యవర్గంతో ప్రతి నెల ఓసారి సమావేశం నిర్వహించి సంఘం అభివృద్ధికి తోడ్పడుతుందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా అధ్యక్ష కార్యవర్గ సభ్యులను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.అనంతరం అతిథులకు మేమేంటో అందజేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బుఖ్య రామచంద్ర నాయక్,కోశాధికారి మాదాసు రాజలింగం, కార్యవర్గం పాల్గొన్నారు.

## క్రీడా సంఘానికి సహకారం అందజేస్తా

**సుభాష్ రెడ్డి**



**కామారెడ్డి,ఏప్రిల్24(సూర్యరేఖ)** క్రీడా సంఘానికి తన వంతు సహకారం అందజేస్తానని ప్రముఖ సంఘ సేవకుడు తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి అన్నారు.గురువారం కామారెడ్డి జిల్లా క్రీడా సంఘం ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.రియల్ ఎస్టేట్ రంగంలో కామారెడ్డి తెలంగాణ రాష్ట్రంలో ముందుండాలని ఆయన అన్నారు.తాను కూడా కామారెడ్డి నియోజకవర్గంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశానని గుర్తు చేశారు.కామారెడ్డి రియల్ ఎస్టేట్ ఎజెంట్ అసోసియేషన్ కు తన సంపూర్ణ సహకారం ఉంటుందని గుర్తు చేశారు.అనంతరం అధ్యక్షుడు లక్ష్మీనరస గౌడ్ మాట్లాడుతూ..క్రీడా సంఘ భవన నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.తన తోటి కార్యవర్గంతో ప్రతి నెల ఓసారి సమావేశం నిర్వహించి సంఘం అభివృద్ధికి తోడ్పడుతుందని ఆయన అన్నారు.ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బుఖ్య, రామచంద్రనాయక్,కోశాధికారి మాదాసు రాజలింగంతోపాటు కార్యవర్గం పాల్గొన్నారు.అనంతరం అధ్యక్ష,కార్యవర్గ సభ్యులను శాలువాతో సన్మానించి,అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమానికి వచ్చిన అతిథులకు మేమేంటో అందజేశారు.

# చిల్కానగర్ లో సన్నబియ్యం" లబ్ధిదారుని ఇంట భోజనం చేసిన పరమేశ్వర్ రెడ్డి





**సామన్యుడితో కలిసి మెలగడమే ప్రజాప్రభుత్వం ధ్యేయం.!**

**ఉప్పల్,ఏప్రిల్ 24(సూర్యరేఖ)** ప్రజాప్రభుత్వంలోని కాంగ్రెస్ సర్కార్ అమలుచేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం,గృహజ్యోతి 200 యూనిట్లు గ్యాస్ సబ్సిడీ ఇందిరమ్మ ఇండ్లు సన్నబియ్యం లాంటి మహోన్నత సంక్షేమ పథకాలను అందుకుంటున్న చిలుకానగర్ వాస్తవ్యులైన బాకీమల్లేశ్వరి అనే ఓ నిరుపేద లబ్ధిదారుని ఇంటిలో ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం భోజనాన్ని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి చేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ. ప్రభుత్వం కొలువుదీరిన అతితక్కువకాలంలోనే అద్భుతరీతిలో ప్రజాభివృద్ధి, సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజాధారణ పొందుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజాప్రభుత్వం చేస్తున్న కృషిపట్ల లబ్ధిదారుని పరమేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమం లో చిలకనగర్ డివిజన్ అధ్యక్షులు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్,కొంపల్లి బాలరాజు ఆగంరెడ్డి బొట్టు రాజేష్,నల్లవల్లి మహేందర్ అమరేశ్వరి గండికోట గణేష్ దండుగుల్ల శంకర్,మాము నజీర్ శ్రీరాములు జంగన్న సుబ్బారావు నారోజు రాధాకృష్ణ అమర్ సత్యం కిరణ్ జగదీశ్వర్,పిట్టల సాయిలు పాశం శ్రావణ్ సురేష్ గుప్తా,అల్తాఫ్ అర్జున్,గీత,సంపూర్ణ సమత రంగమ్మ బి.జ్యోతి కె.జ్యోతి,విజయ భాగ్యలక్ష్మి సునీత నౌకాంత్ రెడ్డి కిరణ్ సోనా సందీప్ క్కీప్రణీత్ అభినయ్ చిలకానగర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పహల్గాంలో ఉగ్రదాడి పిరికిపంద చర్య

**పహల్గాం ఉగ్రదాడి ఘోరం..**
**రాజేంద్రనగర్ లో కొవ్వొత్తుల ర్యాలీ..**
**ప్రతి ఒక్కరూ ఖండించాలి..**
**రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కోరని బాల్ రాజ్**



**రాజేంద్రనగర్,ఏప్రిల్ 24** అమాయక పౌరులపై ముష్కరులు దాడులకు పాల్పడడం హేయమైన చర్య అని,ఈ ఘటనను ప్రతి ఒక్కరూ ఖండించాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కోరని బాల్ రాజ్ అన్నారు. పహల్గాంలో ఉగ్రదాడిపై ఆందోళన వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డైరీ ఫార్మ్ చౌరస్తాలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. క్యాండిల్స్ వెలిగించి ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వారికి నివాళిఅర్పించారు. జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా

**కోరని బాల్ రాజ్ మాట్లాడుతూ...**

కేంద్ర ప్రభుత్వం పాకిస్తానీ ప్రవాదులకు సరైన గుణపాఠం చెప్పాలని నినాదాలు చేశారు. టూరిస్టులపై ఉగ్రదాడి పిరికిపంద చర్య అని మండిపడ్డారు. ఇది దారుణమైన సంఘటనగా పేర్కొన్నారు. త్వరలో అమరనాథ్ యాత్ర ప్రారంభంకానున్న నేపథ్యంలో ఉగ్రవాదులు ప్రజలను భయకంపితులు చేయడానికే ఈ విధమైన దాడులకు తెగబడ్డారన్నారు. ఉగ్రవాదుల చర్య పిరికిపంద చర్య అని అన్నారు. భారత ప్రభుత్వం తప్పకుండా ఉగ్రవాదులపై ప్రతిదాడి చేసి తగిన బుద్ధి చెబుతుందని అన్నారు. హిందువులను టార్గెట్ చేసి దాడి చేయడాన్ని హిందూ సమాజం ముక్తకంఠంతో ఖండిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, పెంద్యాల శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు

# పహల్గాంలో ఉగ్రదాడి పిరికిపంద చర్య

**జమ్మూ కాశ్మీర్ మారణకాండకు నిరసనగా పాకిస్థాన్ దిష్టిబొమ్మ దహనం..**
**రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజు భూపాల్ గౌడ్**




**రాజేంద్రనగర్,ఏప్రిల్24(సూర్యరేఖ)** జమ్మూ కాశ్మీర్లో టెర్రరిస్టులు చేసిన మరణకాండ దారుణ మైన సంఘటన అని రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజు భూపాల్ గౌడ్ అన్నారు. ఈ ఘటనకు నిరసనగా అత్తాపూర్ డివిజన్ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేసి,పాకిస్తాన్ దిష్టిబొమ్మను తగలబెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజు భూపాల్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పాకిస్తాన్ టెర్రరిస్టులు చేసిన మరణకాండను ఊరికే వదిలి పెట్టమని,వచ్చే రోజులలో పాకిస్తాన్ ను చరిత్ర పుటల్లో నుంచి చర్పేస్తామని అన్నారు. జమ్మూ కాశ్మీర్ పహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. పర్యాటకులను,సామాన్య ప్రజలను చుట్టూ ముట్టి ఆటవికంగా హత్య చేసి గెలిచామనుకోవడం పిరికిపందల చర్యగా అభివర్ణించారు. ఉగ్రమూకల దాడిలో ఆగిన ఊపిరి ప్రతి భారతీయుల్లో ఉద్రేకాన్ని రగిలించిందన్నారు. ప్రశాంతంగా ఉన్న జమ్మూ కాశ్మీర్‌లో మతం ముసుగులో దాడి చేసిన మతోన్మాద ఉగ్రవాదుల చర్యలను,దాడిని ప్రపంచ దేశాలు ముక్తకంఠంతో ఖండిస్తున్నాయని అన్నారు మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి,జిల్లా కార్యదర్శి కొమురయ్య,బోస్ పల్లి ప్రతాప్,అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్,డివిజన్ కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్,కడెం సుధాకర్, జయానంద్ రెడ్డి,విజయ్ కుమార్,కిరణ్,కిట్టు, జిరాజు,పి వెంకట్ రెడ్డి నల్లింగ్ రమేష్,జయ ప్రకాష్ రెడ్డి,సహదేవ రెడ్డి, విజయ స్వామి,శశి కాంత్ శర్మ,ఎస్.వాసు స్టార్ చిన్న ముఖేష్ బిరోధర్ లకన్ విజయ్ ఉమా అనురాధ అనిల్,గుర్ప్రీసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో పర్యాటకుల బృందంపై దాడి హేయం..

**కాంగ్రెస్ నాయకులు గొట్టే గోపాలకృష్ణ యాదవ్**




**రాజేంద్రనగర్,ఏప్రిల్24(సూర్యరేఖ)** జమ్మూకాశ్మీర్ పహాల్గాంలోని పర్యాటకుల బృందాన్ని లక్ష్యంగా చేసుకొని వారిపై జరిగిన భయంకరమైన ఉగ్రదాడిని ఖండిస్తూ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వాళ్ళ ఆత్మకు శాంతి చేకూరాలని కాంగ్రెస్ నాయకులు గొట్టే గోపాలకృష్ణ యాదవ్ అన్నారు. గురువారం ఆదర్శ్ నగర్ నుంచి అరాంఘర్ క్రాస్ రోడ్స్ లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వరకు శాంతియుత నిరసన ర్యాలీని యువజన కాంగ్రెస్ రాజేంద్రనగర్ ప్రధాన కార్యదర్శి గొట్టే గోపాల కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొట్టే గోపాల కృష్ణ మాట్లాడుతూ... ఉగ్రదాడిలో మరణించిన వారికీ నివాళులు అర్పిస్తూ,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇది సామాన్యుల పై ఉగ్రదాడి పిరికిపంద చర్య అని,ఉగ్రవాదులను వారి హింసాత్మక చర్యలను యావత్ భారతదేశం ముక్త కంఠంతో ఖండిస్తుంద న్నారు. కుట్ర,దాడులతో భారతీయుల ఆత్మస్థైర్యాన్ని తగ్గించలేరన్నారు. భారత ప్రభుత్వం ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణచివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

## క్రేడా కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం..



**కామారెడ్డి,ఏప్రిల్ 24(సూర్యరేఖ)**కామారెడ్డి జిల్లా రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అండ్ ఏజెంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా ప్రముఖ సంఘ సేవకుడు తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కామారెడ్డి జిల్లాలో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు కొనసాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని,తాను కూడా ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశానని అన్నారు. జిల్లా అధ్యక్షులు నర్సాగౌడ్ మాట్లాడుతూ...గత రెండు సంవత్సరాలుగా రియల్ ఎస్టేట్ వ్యాపారం పూర్తిగా పడిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం కొనసాగితే అన్ని వర్గాల ప్రజలకు ఆర్థికంగా మేలు జరుగుతుందని తెలిపారు. క్రీడా సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని క్రేడా సంత భవనం నిర్మిస్తానని,ఎటువంటి ఆటుపోట్లకు తావు లేకుండా మైసమ్మ తల్లి ఆశీస్సులతో సంఘం అభివృద్ధికి తోడ్పడతానని ఆయన అన్నారు. తన తోటి కార్యవర్గ సభ్యులతో ప్రతి విషయం చర్చించి సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని నర్సాగౌడ్ తెలిపారు. ఈ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బంగారు దేవదాస్,ప్రధాన కార్యదర్శి భూక్య రామచంద్రనాయక్,క్యాషియర్ మాదాసు రాజలింగం, కోశాధికారి వెలుముల రాధాకృష్ణరెడ్డి,పిఆర్ ఓ రాజకుమార్,అడ్వైజర్ పండరి శ్రీనివాసరెడ్డి,నారెడ్డి దశరథరెడ్డి,గంజి సతీష్ గుప్తా,బంబోతుల శంకర్ గౌడ్,బద్దం రాజారెడ్డి,చింతల రవితేజ గౌడ్,దశరత్ నాయక్,కల్లూరి ప్రభుత్వంరెడ్డి,రావుల రమేష్ గౌడ్, ఇటుకల శ్రీనివాస్,సంజీవరెడ్డి,మహేష్ గౌడ్, మంచాల లింగంయాదవ్ వడ్డేపల్లి ధర్మపురి, పయ్యావుల చంద్రం,తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదానికి వ్యతిరేకంగా వెల్లువెత్తిన నిరసన..



**రాజేంద్రనగర్,ఏప్రిల్24(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ అంబియన్స్ ఫోర్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన మౌన ప్రదర్శన..

# జై బాపు..జై భీమ్..జై సంవిధాన్ తో ప్రజలకు కాంగ్రెస్ ప్రాముఖ్యాన్ని తెలియజేయాలి







ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

**నార్సింగి,ఏప్రిల్24(సూర్యరేఖ)** జై బాపు..జై భీమ్..జై సంవిధాన్ తో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రాముఖ్యతను తెలియజేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని నార్సింగి చౌరస్తాలో జై బాపు..జై భీమ్..జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.నార్సింగి చౌరస్తా నుంచి ర్యాలీగా బయలుదేరి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు,స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా,అదే విధంగా దేశంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్,గండిపేట్ మండల్ పార్టీ ప్రెసిడెంట్ అశోక్ యాదవ్,నార్సింగి మున్సిపాలిటీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణుగౌడ్ గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్,మాజీ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్,కౌన్సిలర్ లు,వార్డు మెంబర్ లు,పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ తరపున ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం సాగిస్తూనే ఉంటాం



మణికొండ బీఆర్ఎస్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ



**మణికొండ,ఏప్రిల్24(సూర్యరేఖ)** బీఆర్ఎస్ పార్టీ తరపున ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం సాగిస్తూనే ఉంటామని భారత రాష్ట్ర సమితి మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు.మణికొండ బీఆర్ఎస్ పార్టీ గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని తిరుమల హిల్స్ లోని రోడ్ నెంబర్ 1,2,3 లను సందర్శించారు.ఈ సందర్భంగా స్థానికులు వెల్లుబుచ్చిన ప్రధాన సమస్యలను తెలుసుకున్నారు.రోడ్ నెంబర్ 2 లో దాదాపు రెండు,మూడు సంవత్సరాల క్రితం రోడ్డుని తవ్వి తిరిగి రోడ్డుని నిర్మించలేదనీ,ఈ విషయం పలుమార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదన్నారు. రోడ్ నెంబర్ 2 ప్రాంతంలో మెయిన్ రోడ్డు పైన ఎప్పుడు వాన కురిసిన మోకాల్లోతు నీళ్లు నిలబడి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందన్నారు.దీనికి ప్రధాన కారణం గోల్డెన్ టెంపుల్ జంక్షన్ నుంచి ఒకవైపు మాత్రమే పెద్ద డ్రైనేజ్ లైన్ వేయడం జరిగిందని,ఇక రెండవ వైపు పాతకాలం నాటి చిన్న సైజు పైపులు ఉన్న కారణంగా నీరు నిలుస్తుందన్నారు.కావున రోడ్ నెంబర్ 2 దగ్గర డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేయాలన్నారు.రోడ్ నెంబర్ 2,1 కూడలిలో ఎలక్ట్రికల్ స్తంభం ఒక వైపు వంగడం వలన ఎల్టి లైన్ వైర్లు పూర్తిగా కిందకి వేలాడుతున్నాయన్నారు. దీని కారణంగా ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు.కావున ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారు స్పందించి ఎలక్ట్రికల్ లైన్ సరి చేయవలసిన అవసరం ఉందన్నారు.రోడ్ నెంబర్ 2,3 మధ్యలో ఉన్న ఖాళీ స్థలంలో చెత్తాచెదారం వేస్తున్న కారణంగా తరచూ పాములు వస్తున్నాయని చెప్పి స్థానికులు తెలియజేశారు.తిరుమల హిల్స్ కాలనీ మొత్తంగా హైదరాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వారు ప్లాన్ మంజూరు చేసినప్పటికీ కాలనీలో రోడ్లు కుదించుకు పోయాయని ముఖ్యంగా రోడ్ నెంబర్ 3 పూర్తిగా ధ్వంసం అయిపోయింది.ఇక ఈ రోడ్లో తరచూ డ్రైనేజ్ సమస్య కూడా ఉత్పన్నమవుతుందన్నారు. కావున మున్సిపాలిటీ వారు స్పందించి ముందుగా డ్రైనేజీ లైన్ వేసి తదుపరి రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు.వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉన్నదని వీటికి వాక్సినేషన్,పునరుత్పత్తి జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎప్పటినుంచో మణికొండ ప్రాంత ప్రజలందరూ కూడా ఈ వీధి శునకాలకు షెల్టర్ హొమ్స్ కట్టించాలని కోరుతున్నప్పటికీ మున్సిపాలిటీ వారు ఇంత వరకు ఈ దిశగా చర్యలు చేపట్టకపోవడం శోచనీయమన్నారు.రోడ్ నెంబర్ 2 లో సెక్రటేరియట్ కాలనీని కలుపుతూ వెనుక భాగంలో రోడ్డు నిర్మించాల్సి ఉండగా,దీన్ని ఎవరు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు.ఈ రోడ్డు స్థలం అన్యాక్రాంతం కాకముందే మున్సిపాలిటీ వారు స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు.మణికొండ ప్రాంతంలో రోజుకు 450 ట్యాంకర్లు తిరుగుతున్నప్పటికీ ట్యాంకర్ బుక్ చేసుకున్న వారికి దాదాపు 12 గురించి 14 గంటల సమయం పడుతుందన్నారు.ఇక కొంతమంది నిర్ణీత ధర కన్నా ఎక్కువ వసూలు చేస్తున్నట్టు స్థానికులు తెలిపారు.కావున హైదరాబాద్ వాటర్ వర్క్స్ వారు నీటి టాంకర్లను అనుచితంగా ఉపయోగించకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు.వీధి దీపాలు తరచూ పాడైపోతున్నాయని స్థానికులు ఫిర్యాదు చేశారు.ఇంటి పన్ను వసూలు చేయడంపై ఉన్న శ్రద్ధ ప్రజలకు అవసర నిమిత్తం మేలు తలపెట్టాలని మున్సిపల్ అధికారులకు లేదని,వీధి శుభ్రతపై అసలు స్పందనే లేదని తెలియజేశారు.పై అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గుట్టమీది నరేందర్,అందె లక్ష్మణ్ రావు,బుద్ధోలు బాబు,ఉపేంద్రనాథ్ రెడ్డి,శ్రీనివాస్ చారి,సంఘం శ్రీకాంత్,కిరణ్ యాలాల సుమనళిని చెరుకూరి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## యువకులను పట్టించుకోని మండల బడా నాయకులు

**పార్టీ కోసం వారి భవిష్యత్తును ఫణంగా పెట్టిన యువకులు**





**ఆందోల్,ఏప్రిల్ 24(సూర్యరేఖ)** రాయికోడ్ మండలంలోని యువకులు దామోదర్ రాజానర్సింహా గెలుపు కోసం గత పది సంవత్సరాల నుంచి అలుపెరగకుండా యువకులు ఎంతగానో కృషి చేశారు.2023 ఎలక్షన్ లో 2 నెలల పాటు ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి ప్రచారం చేశారు.యువకులు చేసిన కృషికి దామోదర్ రాజానర్సింహాకు రాయికోడ్ మండలంలో మంచి మెజారిటీ వచ్చింది.కానీ యువకులకు మాత్రం ఫలితం లేదు.పదవులు లేవు మండలంలో ఎలాంటి పనులు మంజూరు అయిన సరే పెద్ద నాయకులు మాత్రమే చేస్తున్నారు.కనీసం ఎవ్వరికి ఎలాంటి విషయం చెప్పడం లేదు.ఇది ఇలాగే కొనసాగితే ముందు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని వెల్లడించారు.ఇక రాయికోడ్ మండలంలో ఒక పెద్ద నాయకుడు తానే అంజయ్య ఎమ్మెల్యేగా చెలాయిస్తున్నాడు.తాను చెప్పిందే వేదం అంటూ తన ఇంట్లో మాత్రం రెండు పదవులు పార్టీ కోసం కష్ట పడ్డ యువకులకు మాత్రం ఎలాంటి పదవులు లేవు.ఇందులో ఒకరికి నామమాత్రానికి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవి ఇచ్చిన సరే పెత్తనం మాత్రం వారే చెలాయిస్తున్నారు.త్వరలో ఈ విషయం మంత్రి దృష్టికి తీసుకొని వెళ్తామని పార్టీ కోసం కష్టపడ్డ యువకులు తెలిపారు.

## పాహల్గామ్ పై దాడికి నిరసనగా చేగుంటలో భారీ ర్యాలీ



**చేగుంట,ఏప్రిల్24(సూర్య రేఖ)** మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కాశ్మీర్ లోని పహాల్గాంలో జరిగిన ఉగ్రదానికి నిరసనగా నల్లబ్యాడ్జీలు ధరించి బస్టాండ్ నుంచి గాంధీ చౌరస్తా వరకు పాకిస్తాన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ,మృతులకు సంతాపకంగా భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాట్లాడుతూ..మొన్న ఏదైతే పహాల్గాన్ విహార యాత్రకు వెళ్లిన భారతీయులు గాని,విదేశీయులు గాని అక్కడికి వెళ్ళినప్పుడు పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలు వచ్చేసి విచక్షణ రైతంగా పర్యటకులపై కాల్పులు జరపడం హేయమైన చర్య,ముందుగా వారి ఆత్మకు శాంతి చేకూరాలని,అలాగే వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థలను పెంచి పోషిస్తూ భారతదేశంలో తరచూ దాడులు చేస్తూ ఎంతోమంది అమాయకులను బలి తీసుకుంటున్నారు.గతంలో కూడా ముంబైలో ఎన్నో దాడులలో చాలామంది అమాయకులు చనిపోయారు.పాకిస్తాన్ కు రోజులు దగ్గర పడుతున్నాయి అనే దానికి ఇది ఒక నిదర్శనం.మన దేశ ప్రధాని దుబాయ్ యాత్ర కూడా క్యాన్సల్ చేసుకొని ఇండియాకు తిరిగి వచ్చారు. పాకిస్తాన్ కి బుద్ధి చెప్పవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.మన భారతదేశ అభివృద్ధిని చూసి ఓర్వలేక,చూడలేక పాకిస్తానీలు మన మీద కక్ష కట్టి,ఎన్నో రకాలుగా సంస్థలను పెంచి పోషిస్తూ వాళ్ల సైన్యం ముసుగులోని ఇవన్నీ జరుగుతున్నాయి. మొన్న దాడికి పాల్పడిన దాంట్లో కూడా ఒక రిటైర్డ్ ఆర్మీ రిటైర్డ్ ఆఫీసరు ఉన్నాడని మన ఇంటలిజెన్స్ వర్గాలు బయట పెట్టడం జరిగింది.మన భారతదేశాన్ని టార్గెట్ చేస్తూ మన అభివృద్ధిని మన కాశ్మీర్ అందాలని,మన పర్యటకాలని అభివృద్ధిని చూడలేక ఇవన్నీ చేస్తున్నారు.పాకిస్తాన్ కుక్క తోక వంకర అన్నట్టు ఎన్నిరకాలుగా వారికి బుద్ధి చెప్పిన గాని మరి అదే రీతిలో వ్యవహరిస్తున్నారు.భారతదేశం మన సైన్యం తలుచుకుంటే ఒక గంటలో పాకిస్తాన్ చరిత్ర పూటలో ఉండలేకుండా పోతుంది వారు గుర్తించలేకపోతున్నారు.కాబట్టి పాకిస్తాన్ ఖబర్దార్ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చేగుంట మండల బిజెపి అధ్యక్షులు చింతల భూపాల్,దుబ్బాక అసెంబ్లీ కో కన్వీనర్ చిలకమర్రి గోవిందు కృష్ణ,జిల్లా నాయకులు ఎల్లారెడ్డి,ప్రధాన కార్యదర్శి కుమ్మరి నరసింహులు, సంతోష్ రెడ్డి,భూపాల్,రఘువీర్,కావేటి వెంకటేష్,అప్పల ఆగమయ్య, రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యులు కరణం గణేష్,సీనియర్ నాయకులు భానుచందర్,సుజాత,సాయిబాబా,నరేష్,నాగరాజు,తదితరులు అందరూ పాల్గొన్నారు.

## పాహల్గామ్ పై దాడికి నిరసనగా ఉప్పల్ లో బిఆర్ఎస్ శ్రేణుల కొవ్వొత్తుల ర్యాలీ




**ఉప్పల్,ఏప్రిల్24(సూర్య రేఖ)** ఉప్పల్ డివిజన్ లో డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి కాశ్మీర్లోని పహాల్గాంలో జరిగిన ఉగ్ర దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి ఉప్పల్ లో కొవ్వొత్తి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పహాల్గాన్ విహార యాత్రకు వెళ్లిన భారతీయులు గాని,విదేశీయులు గాని అక్కడికి వెళ్ళినప్పుడు పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలు వచ్చేసి విచక్షణరహితంగా పర్యటకులపై కాల్పులు జరపడం హేయమైన చర్య,ముందుగా వారి ఆత్మకు శాంతి చేకూరాలని,అలాగే వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థలను పెంచి పోషిస్తూ భారతదేశంలో తరచూ దాడులు చేస్తూ ఎంతోమంది అమాయకులను బలి తీసుకుంటున్నారు.గతంలో కూడా ముంబైలో ఎన్నో దాడులలో చాలామంది అమాయకులు చనిపోయారు.పాకిస్థాన్ కు రోజులు దగ్గర పడుతున్నాయనే దానికి ఇది ఒక నిదర్శనం.మన దేశ ప్రధాని దుబాయ్ యాత్ర కూడా క్యాన్సల్ చేసుకొని ఇండియాకు తిరిగి వచ్చారు.పాకిస్తాన్ కు బుద్ధి చెప్పవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది.మన భారతదేశ అభివృద్ధిని చూసి ఓర్వలేక,చూడలేక పాకిస్థానీలు మన మీద కక్ష కత్తి,ఎన్నో రకాలుగా సంస్థలను పెంచి పోషిస్తూ వాళ్ల సైన్యం ముసుగులోని ఇవన్నీ జరుగుతున్నాయి.మొన్న దాడికి పాల్పడిన దాంట్లో కూడా ఒక రిటైర్డ్ ఆర్మీ రిటైర్డ్ ఆఫీసరు ఉన్నాడని మన ఇంటలిజెన్స్ వర్గాలు ఈరోజు బయట పెట్టడం జరిగింది.మన భారతదేశాన్ని టార్గెట్ చేస్తూ మన అభివృద్ధిని మన కాశ్మీర్ అందాలని,మన పర్యటకాలని అభివృద్ధిని చూడలేక ఇవన్నీ చేస్తున్నారు.పాకిస్తాన్ కుక్క తోక వంకర అన్నట్టు ఎన్నిరకాలుగా వారికి బుద్ధి చెప్పిన గాని మరి అదే రీతిలో వ్యవహరిస్తున్నారు.భారతదేశం మన సైన్యం తలుచుకుంటే ఒక గంటలో పాకిస్థాన్ చరిత్ర పుటలో ఉండలేకుండా పోతుంది వారు గుర్తించలేకపోతున్నారు.కాబట్టి పాకిస్తాన్ ఖబర్దార్ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఎఫ్‌పీవో ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన






## జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

**టేక్మాల్,ఏప్రిల్24(సూర్యరేఖ)** మెదక్ జిల్లా టేక్మాల్ మండలం ఎలకుర్తి,చల్లపల్లి గ్రామాలలో ఎఫ్‌పీఓ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ సందర్శించి కొనుగోళ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని పర్యవేక్షించి కొనుగోళ్ల రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని రైతుల పూర్తి వివరాలను రికార్డుల్లో స్పష్టంగా నమోదు చేయాలని ఆదేశించారు. కొనుగోళ్లు పూర్తైన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని ఎప్పటికప్పుడు ఓపీఎంఎస్ లో కొనుగోళ్ల వివరాలను నమోదు చేయాలని,తద్వారా సకాలంలో రైతుల ఖాతాల్లోకి నగదు జమ అవుతుందని సూచించారు.ఈ పరిశీలనలో టేక్మాల్ తహశీల్దార్ తులసీరామ్,ఆర్ఐ సాయి శ్రీకాంత్,సంబంధిత అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం



**చేగుంట,ఏప్రిల్24(సూర్యరేఖ)** చేగుంట మండలం భారతీయ జనతా పార్టీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి మండల అధ్యక్షుడు చింతాల భూపాల్ అధ్యక్షతన మండల ప్రభారి సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించి మండల పార్టీ కమిటీ వేశారు.ఈ మండల అధ్యక్ష పదవికి వయస్సు 45 సంవత్సరాల లోబడి ఉండాలనే నిబంధనలతో ఇప్పటి వరకు ఆశపడిన నాయకులు ఓకింత నిరాశ పడిన మండల అధ్యక్ష పదవికి తీవ్ర పోటి నెలకొంది.కానీ ఈ అధ్యక్ష పదవి ఎవరికి వస్తుందో అని ముఖ్య నాయకులు అంచనాకు వచ్చారు.గతంలో అధ్యక్షుడుగా ప్రస్తుతం తాజా మాజీ సర్పంచ్ గా చేసిన అనుభవం ఉన్నా వీరికే వరిస్తుందని పార్టీ నాయకులు చర్చించుకుంటున్నారు.ముఖ్య నాయకులు మాత్రం ఎవరికీ అధ్యక్ష పదవి ఇచ్చినా పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తామని తెలిపారు.

## బైక్ ఢీకొని ఫిజియోథెరపిస్ట్ మృతి



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 24 (సూర్యరేఖ)**మంచిర్యాల జిల్లా జన్నారం మండలం మురిమడుగు గ్రామ సమీపంలో గురువారం రాత్రి రెండు ఎదురెదురుగా వస్తున్న బైకులు ఢీకొని జన్నారంకు చెందిన ఫిజియోథెరపీ డాక్టర్ జంగు బాబు (30) సంవత్సరాలు అక్కడికక్కడే మృతి చెందారు.జన్నారం ఎస్సీ రాజవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం. లక్షింపేట ఆస్పత్రికి పంపించి కేసు నమోదు చేసి చేస్తున్నట్టు తెలిపారు.

## గురు పీఠంలో ప్రతిష్టించే విగ్రహాల ఊరేగింపు






**శివంపేట, ఏప్రిల్ 24 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని గూడూరు గ్రామంలోని శ్రీ గురు పీఠంలో నిర్మిస్తున్న షిరిడి సాయిబాబా దత్తాత్రేయ దేవాలయాలలో ప్రతిష్టించే సాయిబాబా దత్తాత్రేయ విగ్రహాలను గురువారం శివ్వంపేట మండల కేంద్రంలోని రామాలయం నుండి గూడూరు గ్రామంలోని శ్రీ గురు పీఠం వరకు ప్రముఖ పురోహితులు శాస్త్రుల వామన శర్మ ఆధ్వర్యంలో ఊరేగింపుగా తీసుకువెళ్లడం జరిగింది.శ్రీ గురు పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ దేవాలయాలు నిర్మించిన విషయం అందరికీ తెలిసిందే,. సాయిబాబా దత్తాత్రేయ స్వామి ఊరేగింపు శోభయాత్ర అత్యంత వైభవంగా జరిగింది.ఈ ఊరేగింపు దైవ సాంప్రదాయ పద్ధతిలో మంత్రోత్సవం మధ్య తీసుకువెళ్లడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గురు పీఠం వ్యవస్థాపకులు శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ... అందరూ భక్తి భావంతో మెలుగుతూ,మానవతా విలువలతో ఉండాలని సాయిబాబా యొక్క దీవెనలు గూడూరు శివంపేట్ గ్రామ ప్రజలందరికీ ఉండి సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో రాష్ట్ర హైకోర్టు న్యాయవాది శివకుమార్ గౌడ్,మాజీ సర్పంచులు పత్రాల శ్రీనివాస్ గౌడ్,స్వరాజ్ లక్ష్మి శ్రీనివాస్ గౌడ్, స్రవంతి నవీన్ గుప్తా,మాజీ ఉపసర్పంచ్ లు రాజీపేట పద్మా వెంకటేష్,బీఆర్ఎస్ నాయకులు రమణగౌడ్, ముద్దగల లక్ష్మీ నరసయ్య ప్రముఖ వ్యాపారవేత్తలు నోముల హనుమంతు గుప్తా,రాజ్యం బిక్షపతి యాదవ్ గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పహల్గామ్ ఉగ్రవాదుల దాడి నిరసిస్తూ హబ్సిగూడలో కొవ్వొత్తుల ర్యాలీ



**ఉప్పల్,ఏప్రిల్ 24(సూర్యరేఖ):** హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు పహల్గామ్ ఘటన వ్యతిరేకంగా మౌనం పాటించి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.పహల్గామ్ ఉగ్రదాడిని వ్యతిరేకంగా నినాదాలు ఇస్తూ ఉగ్రవాదులను పట్టుకొని ఉరితీయాలని గురువారం సాయంత్రం హబ్సిగూడ ఎన్జీఆర్ఐ కెప్టెన్ వీరరాజరెడ్డి విగ్రహం నుంచి హబ్సిగూడ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయకుమార్,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి,హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి,జై భీమ్ జై సంవిధాన్ కోఆర్డినేటర్ ప్రకాష్ రెడ్డి,హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన-కార్యదర్శి ధర్మేంద్ర నాయక్(ధర్మా),హబ్సిగూడ డివిజన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజన్న,డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసు నాయక్,రాజు నాయక్,షేక్ షబ్బీర్,మల్లు నాయక్,సాయి కిరణ్, జావేద్ లింగంనాయక్ బాబు మహేందర్ సాయి టింకు ఖలీల్ అస్లాం అఖిల్ వినోద్,మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

## చేగుంట విష్ణు ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ




**చేగుంట,ఏప్రిల్24(సూర్యరేఖ)** మెదక్ జిల్లా చేగుంట మండలం చేగుంట యూత్ ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తా వద్ద పహాల్గంలో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ కొవ్వత్తుల ర్యాలీ వెలిగించారు.ప్రజలపై ఉగ్రవాదుల దాడులను తీవ్రంగా ఖండించారు.ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.మృతుల కుటుంబాలకు సంతాపాన్ని తెలియజేశారు. కొవ్వత్తులు వెలిగించి రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో విష్ణు,ప్రవీణ్ ప్రకాష్ సురేష్ రాజు నరేష్ శ్రీకాంత్ సతీష్ మహేష్ ఆంజనేయులు,వేణు,దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకలు

**అర్హులను ఎంపిక చేయడానికి కమిటీలు లేవు**
**గల్లీ లీడర్లు చెప్పినట్టే స్థానిక అధికారుల ప్రవర్తన**
**కార్యకర్తల చుట్టాలకే ఇందిరమ్మ ఇల్లు**
**ప్రభుత్వ పద్ధతి సరైనది కాదని అర్హుల ఆగ్రహం**



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో,ఏప్రిల్24(సూర్యరేఖ):** మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం సుద్దాల గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల నియమకాలలో అవకతవకలు జరిగాయని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.స్థానిక కొంతమంది గల్లీ లీడర్ల చుట్టాలకే ఒకే ఇంట్లో ఇద్దరి చొప్పున ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికయ్యారని అర్హులు అయిన వారికి ఎవరికీ కూడా ప్రభుత్వ పథకం దక్కలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గురువారం సుద్దాల గ్రామపంచాయతీ పంచాయతీ సెక్రెటరీతో కొంతమంది గ్రామస్తులు వాగ్వివాదానికి దిగారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో డబుల్ బెడ్రూంలు దక్కకపోయినా కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారికి ఇల్లు కట్టించి ఇస్తామని ఓ వైపు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పథకాలను ఏర్పాటు చేసి ప్రజల అండదండలు పొందాలని ఆశిస్తుంటే మధ్యలో స్థానిక కొంతమంది గల్లీ లీడర్లు అవకతవకలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పుడు తప్పుడు పేర్లతో వచ్చిన లిస్టును పక్కకు పెట్టి నిజమైన అర్హులకు ఈ పథకం దక్కేలా ప్రభుత్వ అధికారులు సహాయపడాలని,లేనిచో కలెక్టర్కు ఫిర్యాదు చేసి కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తామని కొంత మంది అర్హులైన పథకం దక్కని స్థానికులు తెలిపారు.ఈ బాగోతం సుద్దా ల గ్రామ పంచాయతీ ఒకటే కాకుండా చాలా ప్రాంతాలలో ఇలాంటి తతంగం కొనసాగుతుందని జిల్లా యంత్రాంగం దీనిపై విచారణ చేపట్టి ఇందిరమ్మ ఇండ్లను ఎంపిక చేయాలని వారు కోరుతున్నారు.

# నేను పాకిస్థానీని కాదు..

## స్పందించిన ప్రభాస్ హీరోయిన్

జమ్మూ కశ్మీర్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన పహల్గాంలో ప్రకృతి అందాలను ఆస్వాదించడానికి వెళ్లిన పర్యటకులపై సోమవారం మధ్యాహ్నం ఉగ్రవాదులు దాడి జరిపిన విషయం తెలిసిందే. ఈ నరమేధంలో 28 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడితో కశ్మీర్‌లోయతోపాటు దేశంమొత్తం భగ్గుమంది. ఈ ఉగ్రదాడికి ప్రతీకారంగా కేంద్రం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇదిలావుంటే ఈ ఘటన అనంతరం పాకిస్థాన్‌కి చెందిన నటులపై మళ్లీ వ్యతిరేకత మొదలైంది. తాజాగా ప్రభాస్ నటిస్తున్న ఒక ప్రాజెక్ట్‌లో ఇమాన్ ఎస్మాయిల్ అనే హీరోయిన్ నటిస్తుండగా.. ఇమాన్ పాకిస్థాన్‌కి చెందిన నటి అని.. ఆమెను మూవీ నుంచి తొలగించాలని సోషల్ మీడియాలో విమర్శలు వస్తున్నాయి. తాజాగా ఈ ఘటనపై ఇమాన్ ఎస్మాయిల్ స్పందించింది. తాను పాకిస్థాన్‌కి చెందిన అమ్మాయిని కాదని.. తాను ఇండో అమెరికన్ అని రాసుకోచ్చింది. పహల్గాంలో జరిగిన విషాద సంఘటనకు సంబంధించి నా హృదయపూర్వక సంతాపం తెలియజేస్తున్నాను. ఈ ఘటనలో తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారందరికీ నా ప్రగాఢ సానుభూతి. అమాయక ప్రాణాల నష్టం ఎంతో బాధాకరం. ఈ ఘటన నా హృదయాన్ని కలచివేసింది. హింసాత్మక చర్యలను నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. కళ ద్వారా వెలుగు, ప్రేమను పంచడమే నా లక్ష్యంగా ఉన్నందున, మనమందరం ఒకేతాటిపైకి వచ్చే రోజు త్వరలోనే వస్తుందని ఆశిస్తున్నాను. రీసెంట్‌గా నేను పాకిస్థాన్‌కి చెందిన నటిని అంటూ వస్తున్న వార్తలు వైరలవుతున్నాయి. తాజాగా ఈ వార్తలపై నేను క్లారిటీ ఇవ్వాలి అనుకుంటున్నాను. నేను కానీ నా కుటుంబం కానీ పాకిస్తాన్ సైన్యంతో సంబంధం కలిగి లేరు. నేను హిందీ, తెలుగు, గుజరాతీ, ఇంగ్లీష్ మాట్లాడే గర్వించదగిన భారతీయ అమెరికన్‌ని. నా తల్లిదండ్రులు యుక్త వయసులో చట్టబద్ధంగా యునైటెడ్ స్టేట్స్‌కు వలస వచ్చిన తర్వాత నేను కాలిఫోర్నియాలోని లాస్ ఏంజిల్స్‌లో జన్మించాను. వారు అనంతరం అమెరికన్ పౌరులుగా మారారు. అమెరికాలో నా విశ్వవిద్యాలయ విద్యను పూర్తి చేసిన తర్వాత, నేను నటిగా, కొరియోగ్రాఫర్‌గా గుర్తింపు సాధించాను. ఈ గుర్తింపు అనంతరం నాకు ఇండియన్ సినిమాలలో ఛాన్స్ రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. సినీ పరిశ్రమ నా జీవితంలో గొప్ప ప్రభావాన్ని చూపింది. భారతీయ గుర్తింపు సంస్కృతి నా రక్తంలోనే ఉన్నందున, సోషల్ మీడియాను ఐక్యత కోసం ఉపయోగిస్తానని.. విభజన కోసం కాదని ఆశిస్తున్నాను. చరిత్రలో కళ అనేది సంస్కృతులు, వ్యక్తులు, మరియు అనుభవాల మధ్య అవగాహన, సానుభూతి, సంబంధాన్ని సృష్టించే మాధ్యమంగా ఉంది. నా పని ద్వారా ఈ వారసత్వం కొనసాగేలా.. నా భారతీయ వారసత్వ అనుభవాలను ఉత్తేజపరిచేలా నేను కఠినంగా శ్రమిస్తాను అంటూ ఇమాన్ చెప్పుకోచ్చింది.



# టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న ధనశ్రీ వర్మ

భారత క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్ మాజీ భార్య, ప్రముఖ కొరియోగ్రాఫర్ ధనశ్రీ వర్మ త్వరలో టాలీవుడ్‌లో అడుగుపెట్టబోతుంది. ధనశ్రీ వర్మ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఆకాశం దాటి వస్తావా. ఈ సినిమాకు శశికుమార్ దర్శకత్వం వహిస్తుండగా.. నిర్మాత శిరీష్ సమర్పణలో దిల్ రాజు ప్రొడక్షన్స్ పతాకంపై హర్షిత్ రెడ్డి, హన్షిత రెడ్డి నిర్మిస్తున్నారు. కొరియోగ్రాఫర్ యష్ ఈ చిత్రంలో కథానాయకుడిగా నటించబోతుండగా.. మలయాళ నటి కార్తీక మురళీధరన్ కీలక పాత్రలో నటిస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుండగా.. ఈ సినిమాతోనే టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతుంది ధనశ్రీ వర్మ. యుజ్వేంద్ర చాహల్‌తో విడాకుల అనంతరం కెరీర్‌పై ఫోకస్ పెట్టిన ఈ అమ్మడు ప్రస్తుతం వరుస సినిమాలకు సైన్ చేస్తుంది ఇందులో భాగంగానే ఆకాశం దాటి వస్తావా సినిమాకు ఒకే చెప్పినట్లు తెలుస్తుంది. ఇందులో ధనశ్రీ డ్యాన్సర్‌గా కనిపించబోతుంది.



# ఓటీటీలోకి 'హన్సిక' సినిమా

హన్సిక నటించిన గార్డియన్ సినిమా ఏడాది తర్వాత సడెన్‌గా ఓటీటీలోకి వచ్చేసింది. ఎలాంటి ప్రకటన లేకుండానే మేకర్స్ ఈ చిత్రాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. హారర్ నేపథ్యంలో రూపొందిన ఈ మూవీలో హన్సిక ఒక అందమైన యువతిగా, దెయ్యంగా ద్విపాత్రాభినయం చేసింది. ఫిలిం వర్క్స్ పతాకంపై విజయ్‌చందర్ నిర్మించిన ఈ చిత్రానికి దర్శక ద్వయం శబరి, గురుశరవణన్ దర్శకత్వం వహించారు. తమిళంలో తెరకెక్కిన ఈ చిత్రం తెలుగులో కూడా విడుదలైంది. అయితే, ఈమూవీ బిగ్ డిజాస్టర్‌గా నిలిచింది. ఈ మూవీలో సురేష్ చంద్రమీనన్, శ్రీమాన్ కీలక పాత్రలలో నటించారు. ఔట్‌డేటెడ్ హారర్ మూవీగా ప్రేక్షకులు ఈ చిత్రం గురించి చెప్పుకొచ్చారు. అయితే, గతేడాది మే నెలలో విడుదలైన ఈ చిత్రం సడెన్‌గా 'ఆహా' తెలుగులో స్ట్రీమింగ్ అవుతుంది. ఈ సినిమా తర్వాత హన్సికకు మరో ఛాన్స్ దక్కలేదు. తెలుగులో చివరగా 105 మినట్స్ అనే మూవీలో ఆమె నటించింది. ప్రస్తుతం నషా పేరుతో తెలుగులో ఓ వెబ్‌సిరీస్ చేస్తున్న ఈ బ్యూటీ పలు టీవీ షోలలో జడ్జ్‌గా వ్యవహరిస్తుంది.

అసలు కథేంటంటే..

రోటీన్ హారర్ స్టోరీగా దర్శకుడు శబరి గురుశరవణన్ తెరకెక్కించారు. అపర్ణ (హన్సిక) ఇంటీరియర్ డిజైనర్‌గా పనిచేస్తుంది. ఓ ప్రమాదంలో గాయపడిన అపర్ణ జీవితం ఊహించని మలుపులు తిరుగుతుంది. ఆమెను ఓ ఆత్మ ఆవహిస్తుంది. అపర్ణ సహాయంతో సిటీలో పెద్ద మనుషులుగా చెలామణి అవుతోన్న వారిపై ఆత్మ ప్రతీకారం తీర్చుకుంటుంది? అసలు ఆ ఆత్మ ఎవరు? అపర్ణ శరీరంలోకి ఆ ఆత్మ ఎలా ప్రవేశించింది? ఆ ఆత్మ కారణంగా అపర్ణ జీవితంలో ఎలా చిక్కుల్లో పడింది అన్నదే అసలు కథ.



### బిగ్‌బాస్ వల్లే బయటి ప్రపంచం తెలిసొచ్చింది..

# జీవితంలో అదే ఆఖరి రోజు!

బిగ్‌బాస్ షోను తెలుగులో మొదలుపెట్టింది జూనియర్ ఎన్టీఆర్. తొలి సీజన్‌కు తారక్ వ్యాఖ్యాతగా వ్యవహరించి షోను సక్సెస్ చేశాడు. కానీ తర్వాత మాత్రం ఆ షో నుంచి తప్పుకున్నాడు. ఆ సమయంలో హీరో నాని ధైర్యం చేసి యాంకర్‌గా మారాడు. ఇది రియాలిటీ షో అన్న విషయం మర్చిపోయి గేమ్ షోనే కదా.. హొస్ట్ చేసేద్దాం అనుకున్నాడు. తన యాంకరింగ్ కూడా బాగానే ఉండేది. కానీ కంటెస్టెంట్ల అభిమానులు మాత్రం నానిపై విమర్శలు చేసేవారు. తన జడ్జిమెంట్‌లో ఏమాత్రం తేడా వచ్చినా ఆన్‌లైన్‌లో విపరీతంగా ట్రోల్ చేసేవారు. ఇదంతా చూసి నానికి దిమ్మతిరిగిపోయింది. ఏదో హొస్ట్‌గా వచ్చిన పాపానికి చెడుగుడు ఆడేసుకుంటున్నారని అప్‌సెట్ అయ్యాడు. తెలుగు బిగ్‌బాస్ రెండో సీజనే.. తన ఆఖరి సీజన్ అని ప్రకటించాడు. ఇంకెప్పుడూ ఈ రియాలిటీ షో జోలికి వెళ్లనన్నాడు. ప్రస్తుతం అతడు ప్రధాన పాత్రలో నటించిన హిట్ 3 మే 1న విడుదల కానుంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో బిగ్‌బాస్ షో గురించి స్పందించాడు. నాని మాట్లాడుతూ.. నా జీవితంలో బిగ్‌బాస్ చాప్టర్ ముగిసిపోయింది. మళ్లీ దాని జోలికి వెళ్లే ప్రసక్తే లేదు. రెండో సీజన్ చివరి ఎపిసోడ్ రోజే బిగ్‌బాస్ హొస్ట్‌గా నా జీవితంలో ఇదే ఆఖరి రోజు అని పోస్ట్ పెట్టాను. బిగ్‌బాస్.. బయటి ప్రపంచం ఎలా ఉంటుందనేది నాకు కళ్లకు కట్టినట్లు చూపించింది. నన్ను మరింత టఫ్‌గా మార్చింది. ఒక గేమ్ షో అనుకుని వెళ్లాను. ఆ గేమ్ వెనకాల ఇన్ని ఎమోషన్స్ ఉంటాయా? అనిపించింది. అయితే చాలామంది అభిప్రాయాలు షో అయిపోగానే మారిపోతాయ్.. అని చెప్పుకొచ్చాడు. మొత్తానికి బిగ్‌బాస్ వైపు కన్నెత్తి చూడటానికి కూడా ఇష్టపడటం లేదని నాని చెప్పకనే చెప్పాడు.



Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,